# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209



వరంగల్ సంపుటి : 2 సంచిక : 160 శనివారం 13 - 07 - 2024 పేజీలు : 08 వెల : 5


## బలమైన వ్యవస్థగా
# హైడ్రా రూపకల్పన

**- నాలాలు, చెరువులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై కఠిన చర్యలు**

**- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశాలు**



హైదరాబాద్,జూలై12తెలంగాణ ముచ్చట్లు : గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విపత్తుల నిర్వహణ విభాగాన్ని విస్తృతం చేయాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ హైడ్రా విధి విధానాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్షించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... హోర్డింగ్స్, ఫ్లెక్సీల తొలగింపు బాధ్యత హైడ్రాకు ఇవ్వాలని సూచించారు. జోన్ల విభజనలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నాళాలు, చెరువులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై కఠిన నిబంధనలు రూపొందించాలని ఆదేశించారు. ఒక బలమైన వ్యవస్థగా హైడ్రా ఉండాలని, అందుకు అవసరమైన ప్రత్యేక నిధులు కేటాయించే అంశాన్ని పరిశీలించాలని

2లో

## ఎమర్జెన్సీపై కేంద్రపై
# కీలక నిర్ణయం

**- జూన్ 25ను రాజ్యాంగ హత్యా దివస్‌గా ప్రకటన**

**- ఎక్స్ వేదికగా హోంమంత్రి అమిత్ షా ప్రకటన**

న్యూఢిల్లీ,జూలై12తెలంగాణ ముచ్చట్లు : కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దాదాపు 50ఏళ్ల క్రితం దేశంలో అత్యయిక స్థితిని విధించిన జూన్ 25వ తేదీని 'రాజ్యాంగ హత్యా దినం'గా ప్రకటించింది. ఈ మేరకు కేంద్రం శుక్రవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ విషయాన్ని హోం మంత్రి అమిత్ షా 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. 1975 జూన్ 25న అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ తన నియంతృత్వ పాలనతో దేశంలో అత్యయిక స్థితి విధించి ప్రజాస్వామ్యం గొంతు నులిమేశారు. ఎలాంటి కారణం లేకుండా లక్షలాది మందిని జైల్లో పెట్టారు. మీడియా గళాన్ని అణగదొక్కారు. ఆ చీకటి రోజులకు నిరసనగా ఇక నుంచి ఏటా జూన్ 25ను 'సంవిధాన్ హత్య దివస్'గా నిర్వహించాలని నిర్ణయించాం. ఎమర్జెన్సీ సమయంలో ప్రజలు అనుభవించిన వేదనను, దాన్ని ఎదిరించి నిలబడిన యోధులను ఆ రోజున గుర్తుచేసుకుందాం' అని అమిత్ షా రాసుకొచ్చారు.



ఈ ప్రకటనపై ప్రధాని మోదీ స్పందించారు. నాటి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అణగదొక్కి ఎలాంటి పాలన సాగించిందో ఈ సంవిధాన్ హత్య దివస్ మనకు గుర్తుచేస్తుంది. దేశ చరిత్రలో కాంగ్రెస్ రాసిన చీకటి దశ కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరినీ స్మరించుకునే రోజు అది

2లో

## ఫోన్ ట్యాపింగ్ నిందితులకు
# ఎదురుదెబ్బ

**బెయిల్ పిటిషన్లు కొట్టేసిన నాంపల్లి కోర్టు**

హైదరాబాద్,జూలై12 : ఫోన్ ట్యాపింగ్ కేసు నిందితులకు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. నాంపల్లి కోర్టులో నిందితులు దాఖలుచేసిన మ్యాండేటరీ బెయిల్ పిటిషన్లను న్యాయ స్థానం కొట్టి వేసింది. ఏ2 ప్రణీత్‌రావు, ఏ3 తిరుపతన్న, ఏ4 భుజంగరావు, ఏ5 రాధాకిషన్ రావులకు కస్టడీ పూర్తయిందని, ఇప్పటివరకు

2లో

# బ్రాహ్మణ సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్

**- బ్రాహ్మణ పరిషత్‌ను నిర్వీర్యం చేసే కుట్ర**

**- మాజీమంత్రి హరీశ్ రావు విమర్శలు**



హైదరాబాద్,జూలై12 : బ్రాహ్మణ సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని మాజీమంత్రి హరీశ్ రావు విమర్శించారు. సంక్షేమ పరిషత్ ద్వారా అమలుచేసే పథకాలు నిలిచి పోయాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ హయాంలో తెలంగాణ బ్రాహ్మణసంక్షేమ పరిషత్ అగమ్యగోచరంగా కావడం బాధాకరమని చెప్పారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. విద్య, స్వయం ఉపాధి, వేద విద్యకు ప్రోత్సాహం కోసం అమలు చేసిన పథకాలు ఆగిపోవడం విచారకరమని అందులో పేర్కొన్నారు. రాష్ట్రంలో అసలు బ్రాహ్మణ పరిషత్ ఉన్నట్టా? లేనట్టా అనే ఆందోళన బ్రాహ్మణ సామాజికవర్గంలో నెలకొన్నదని తెలిపారు.

బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కోసం కేసీఆర్ ఏటా రూ.100 కోట్లు కేటాయించారని

2లో

## ఒడిషా నైనీలో
# సింగరేణి తవ్వకాలు

**- తవ్వకాలకు సహకరించాలని భట్టి వినతి**

**- సిఎం మోహన్ చరణ్ మాంజీతో భట్టి చర్చలు**

**- పూర్తిగా సహకరిస్తామని హామీ ఇచ్చిన సిఎం**



భువనేశ్వర్,జూలై12 : ఒడిశాలోని నైనీ వద్ద సింగరేణి సంస్థ చేపట్టిన బొగ్గు గని ప్రాజెక్టులో తవ్వకాలు చేపట్టేందుకు సహకరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాంజీని కోరారు. దీనిపై స్పందించిన ఒడిశా సీఎం నైనీ బొగ్గు గనుల తవ్వకానికి పూర్తిగా సహకరిస్తాని భరోసా ఇవ్వడంతో పాటు, తగిన చర్యలు చేపట్టాలని ఆ రాష్ట్ర ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నైనీ బ్లాక్‌లో సింగరేణి కార్యకలాపాల ప్రారంభానికి సంబంధించి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని కోరేందుకు శుక్రవారం భట్టి విక్రమార్క.. అధికారుల బృందంతో కలిసి ఒడిశా సీఎంను శుక్రవారం ఆ రాష్ట్ర సచివాలయంలో కలిశారు. ఒడిశా ముఖ్యమంత్రికి డిప్యూటీ సీఎం భట్టి.. సింగరేణికి బొగ్గు బ్లాకుల

2లో

# అవినీతి నుంచి బయటపడేందుకు కెసిఆర్ యత్నాలు

**- అందుకే ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లోకి పంపుతున్నారు**

**- కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు**

హైదరాబాద్,జూలై12 : బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను స్వయంగా కేసీఆరే కాంగ్రెస్‌లోకి పంపుతున్నారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. శంషాబాద్‌లో జరిగిన బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ అవినీతి నుంచి బయట పడేందుకు కాంగ్రెస్‌కు... కేసీఆర్ సహకరిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రజల ఏకైక గ్యారంటీ నరేంద్ర మోదీ అని ఆయన చెప్పారు. తెలంగాణ ప్రజాప్రతినిధులు కూడా మోదీ మాత్రమే గ్యారంటీ అంటున్నారని ఆయన చెప్పారు. సెక్యూరిటీ లేకుండా ఉస్మానియా యూనివర్సిటీకి రావాలని రాహుల్ గాంధీకి ఆయన సవాల్ విసిరారు. రాహుల్ గాంధీని సొంత పార్టీ వారే ప్రధాని అభ్యర్థిగా అంగీకరించ లేదన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలకు బీజేపీ పెద్ద పీట వేస్తుందన్నారు.



కార్యకర్తల గెలుపే రాష్ట్ర బీజేపీ నాయకత్వం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల హామీతో

2లో

# ఫిరాయింపుల గురించి మీరా మాట్లాడేది?

**- మాకై మేము ఎవరినీ ఆహ్వానించలేదు**

**- మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ**



హైదరాబాద్,జూలై12 తెలంగాణ ముచ్చట్లు : పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదని.. పార్టీలోకి చేరుతాం అంటే ఎవరైనా వద్దంటారా? అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కారు పార్టీలో మిగిలే ఆ నలుగురు ఎమ్మెల్యేలు ఎవరో ఆ పార్టీ నేతలే

2లో

# సంపాదకీయం

## పర్యావరణం కోసం..ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం

ప్లాస్టిక్ కరోనా కన్నా డేంజర్. అది మన జీవితాలను ఎంతగా నలిపేస్తుందో ఎవ్వరూ గమనించడం లేదు. అన్ని వ్యాధులకు ప్లాస్టిక్ కారణమని, ముఖ్యంగా క్యాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులకు కూడా అదే కారణం అవుతోందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అలాగే పర్యావరణం దెబ్బతీయడంలో ప్లాస్టిక్ ముందు టోంది. అయినా మనలో మార్పు రావడం లేదు. పెరుగుతున్న సాంకేతికత, ఆధునిక సౌకర్యాల కారణంగా ప్లాస్టిక్ వాడకం ఎక్కువవుతోంది. ప్లాస్టిక్ నిషేధంపై ప్రభుత్వాలు పెద్దగా శ్రద్ధ పెట్టడం లేదు. వాడుతున్న ప్రజలు కూడా అంతకు మించి అన్నట్లుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో సులువుగా వస్తువుల తెచ్చుకోవడం కారణంగా దీనికి ఆదరణ పెరిగింది. అందుకే మనం వాడి పడేస్తున్న ప్లాస్టిక్ గుట్టలుగుట్టలుగా రోజూ మనవీధుల్లో దర్శనమిస్తోంది. చివరకు నదులు, సముద్రాలను కూడా వదలకుండా అందులో ప్లాస్టిక్ వ్యర్థాలను పడేస్తున్నాం. ఈ క్రమంలో ప్లాస్టిక్ నిషేధం గురించి ప్రతి ఒక్కకూ ఆలోచించాలి. ప్లాస్టిక్‌ను వాడకుండా ప్రభుత్వమే నిషేధించాలి. ప్లాస్టిక్ బ్యాగులు తయారు చేయకుండా నిషేధం విధించాలి. ఏటా జూలై 1న ప్రపంచ పేపర్ బ్యాగ్ దినోత్సవం జరుపుకుంటున్నారు. ఇలాంటి అనేక రకాల రోజులు వస్తూ ఉంటాయి, పోతూ ఉంటాయి. మరి ఈ ప్రపంచ కాగితపు సంచుల దినోత్సవాన్ని మనం ఎందుకు జరుపుకోవాలి? జులై 12న దీన్ని ఏటా ఎందుకు నిర్వహిస్తున్నారు? పేపర్ బ్యాగులు మనకు అవసరమా? అన్నద ఇచ ర్చించాలి. ఇవి పర్యావరణానికి మేలు చేసేవి అని తెలిసి కూడా ప్రజలు ఎందుకు వీటిని వాడలేకపోతున్నారు? పేపర్ బ్యాగుల్ని వాడకపోతే ఏమవుతుంది? ప్రపంచం మునిగిపోతుందా? దేశాలు సముద్రాల్లో కలిసిపోతాయా? జల ప్రళయం వస్తుందా? అన్న ప్రశ్నలు ఉదయించవచ్చు. మనం భూకంపం తర్వాత వచ్చే వేగవంతమైన సునామీలను చూసి వుంటాం. ఆ సునామీలు ఒక రోజుతోనే ముగిసిపోతాయి. కానీ పేపర్ బ్యాగ్స్ వాడకపోవడం వల్ల వచ్చే సునామీకి రావడమే గానీ పోవడం తెలియదు.ఎందుకంటే అది నిదానంగా వచ్చే జల ప్రళయం లాంటిది. ప్రపంచాన్ని ముంచేసే మహా ప్రళయం ప్లాస్టిక్‌కు ఉంది. తెల్లారితే మనం ఎక్కువగా వాడేది ప్లాస్టిక్ క్యారీ బ్యాగులే. వాటిని మనం ఇలా వాడి అలా పారేస్తాం. కానీ అది భూమిలో కరిగిపోవడానికి వెయ్యి సంవత్సరాలు పడుతుంది. అయినా కరిగిపోతుందన్న నమ్మకం లేదా దాకలాలు లేవు. ఇలా రోజూ ప్రపంచవ్యాప్తంగా కోట్ల మంది కోట్ల ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ సంచులు, వాటర్ బాటిళ్లు వాడి పారేస్తున్నారు. ఇవి అటు తిరిగీ, ఇటు తిరిగీ చివరకు సముద్ర గర్భంలోకి వెళ్తున్నాయి. వీటిని రీసైక్లింగ్ చేసే వ్యవస్థలు సరిగా లేనందువల్ల భూమిలో పడేస్తున్నారు. అందువల్ల ప్రపంచ దేశాలు రహస్యంగా చెత్తను సముద్రంలో పడేస్తున్నాయి. అలాగే డ్రైనేజీ మురికి కాలువల్లోకి వెళ్లడం..అక్కడి నుంచి సముద్రాల్లోకే చేరుతోంది. పరిశ్రమల వ్యర్థాలు కూడా చివరకు చేరుతున్నది సముద్రాన్నే. ఇలా అన్నీ సముద్రంలో కలుస్తుంటే.. సముద్ర మట్టాలు పెరుగుతున్నాయి. అందుకే జల ప్రళయం నిశ్శబ్దంగా వస్తోంది. తీర ప్రాంత నగరాల్ని కబళిస్తోంది. దీనికి చెక్ పెట్టాలంటే ప్లాస్టిక్ వాడకం తగ్గించి... పేపర్ బ్యాగుల్ని వాడాలన్నది ప్రపంచ దేశాల సందేశం. అందుకోసం పేపర్ బ్యాగుల్ని... భూమిలో త్వరగా కలిసిపోయే పదార్థాలతో తయారుచేస్తారు. మహా అయితే 3 నెలల్లో అవి భూమిలో కలిసిపోతాయి. మొక్కలకు ఎరువుగా మారిపోతాయి. వాటివల్ల పర్యావరణానికి అంతా మేలే జరుగుతుంది. ఈ విషయంపై అందరికీ అవగాహన కల్పించేందుకు ఓ రోజును కేటాయించారు. అదే జులై 12 న పేపర్ బ్యాగుల దినోత్సవం. ఇలా అయినా మనమంతా అవగాహన పెంచుకుంటామన్న ఓ మంచి ఆశయంతో దీనిని ప్రవేశ పెట్టారు. ఎందుకంటే ప్లాస్టిక్ భూమిలో కరగదు. మన శరీరంలోకి వెళ్లిన తరవాత అనేక రోగాలకు కారణం అవుతోంది. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో ప్రాణాంతక క్యాన్సర్లు వస్తున్నాయి. దానికి ప్లాస్టిక్ వ్యర్థాలు కరిగి మన రక్తంలో కలిసి పోతున్నా యని వైద్యులు గుర్తించాలరు. ఇలాంటి వాటిని కనుగొనడం ఒక ఎత్తయితే, వాటికి వైద్యం చేయలేక చేతులెత్తేస్తున్నారు. వైద్యులు. అందుకే ప్లాస్టిక్ బ్యాగులు వద్దు..పేపర్ బ్యాగులే ముద్దు..అని పర్యావరణ వేత్తలు పిలుపునిస్తున్నారు. మనం పదే పదే చెప్పుకుంటున్నా ప్లాస్టిక్ వాడకాన్ని విడువలేక పోతున్నాం. ప్లాస్టిక్ వల్ల మనకు ముప్పు..అంతేకాదు ప్రపంచాన్ని ముంచేసే జలప్రళయం కూడా అవుతోంది. మానవాళి చేసే తప్పులకు జలం ప్రళయంగా మారి మననే కబళిస్తున్నది.. అంఉదకే ప్రజల్లో చైతన్యం తీసుకుని వచ్చి, ప్లాస్టిక్‌ను నిషేధించేలా ..భూమిలో త్వరగా కరిగిపోయే పేపర్ బ్యాగ్‌ల పేరు మీద ఓ దినోత్సవాన్ని జరిపే పరిస్థితులు తీసుకుని వచ్చారు. కారణం కాలుష్యం. ఇందుకు సంబంధించి కొన్ని కఠిన వాస్తవాలు తెలుసుకోవాలి. ప్రతి సంవత్సరం జులై 12న ప్రపంచ దేశాలన్నీ పేపర్ బ్యాగ్ దినోత్సవాన్ని జరుపుతు న్నాయి. తెల్లారితే చాలు... మనం ఏ షాపుకి వెళ్లినా... కూరగాయల కోసం, టిఫిన్ల కోసం వెళ్లినా ..ప్లాస్టిక్ లేదా పాలిథిన్ కవర్లలోనే ఐటెమ్స్ ఇస్తుంటారు. వాడి పారేశాక... అవి భూమిలో కరగవు.

## జాతీయ రహదారి అడ్డుకట్టలను తొలగించండి

### హరియాణా ప్రభుత్వానికి సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ,జూలై12తెలంగాణ ముచ్చట్లు : హరియాణాలోని అంబాలా సమీపంలో శంభూ సరిహద్దు వద్ద జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన అడ్డుకట్టల్ని తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఒక హైవేను అడ్డుకునేందుకు రాష్ట్రానికి ఏ అధికారం ఉంది అని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌ల తో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో రైతు ఉద్యమం సందర్భంగా 'చలో దిల్లీ'ని అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం బారికేడ్లను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. వాటిని వారంలోగా తొలగించాలని పంజాబ్-హరియాణా హైకోర్టు కూడా బుధవారం ఆదేశించింది. ఫిబ్రవరిలో ఖనౌరీ సరిహద్దు వద్ద హరియాణా పోలీసులు, రైతుల మధ్య జరిగిన ఘర్షణల్లో యువ రైతు శుభ్‌కరణ్ సింగ్ మృతి చెందారు. ఆయన మృతిపై హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని మార్చి 7న హైకోర్టు నిర్ణయించింది. దీన్ని సవాలు చేస్తూ హరియాణా దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు శుక్రవారం విచారణ చేపట్టింది. హైకోర్టు జారీ చేసిన బారికేడ్ల తొలగింపు ఆదేశాలనూ సవాల్ చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలోనే ధర్మాసనం పలు కీలక ప్రశ్నలు సంధించింది. హైవేను ఒక రాష్ట్రం ఎలా దిగ్బంధిస్తుంది? ట్రాఫిక్‌ను నియంత్రించడం దాని బాధ్యత. జాతీయ రహదారిని తెరవండి.. కానీ, రాకపోకలను నియంత్రించండని జస్టిస్ భూయాన్ ఆదేశించారు. మీరు హైకోర్టు ఆదేశాలను ఎందుకు సవాల్ చేయాలనుకుంటున్నారు? రైతులూ ఈ దేశ పౌరులే. వారికి ఆహారం, మంచి వైద్యం అందించండి. వారు వచ్చి నినాదాలు చేసి, తిరిగి వెళ్లిపోతారు' అని జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు.

## ఫిరాయింపుల గురించి మీరా మాట్లాడేది?

చెప్పాలని సెటైర్ వేశారు. తెలంగాణ సంగీత నాట్య అకాడమీ అధ్యక్షురాలిగా కేంద్ర నాటక అకాడమీ పురస్కార గ్రహీత , కూచిపూడి నృత్య గురువు ఆలేఖ్య పుంజాల రవీంద్రభారతిలో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే దానం నాగేందర్ హాజరయ్యారు. ఈసందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఫిరాయింపులను ప్రోత్సహించాలని మేం ఒక్క అడుగు కూడా ముందుకు వేయడం లేదన్నారు. మేమెవరినీ పార్టీలోకి రావాలని కోరలేదన్నారు. అయితే కొందరు తమ ప్రాంత అభివృద్ధి కోసం వస్తామంటే ఎలా వద్దంటామని అన్నారు. గతంలో బీఆర్ఎస్ వేరే రకంగా చేరికలు చేసుకుంది. భయపెట్టి మా పార్టీ ఎమ్మెల్యేలను అప్పుడు బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. కానీ, మేం అలాకాదు. ఇప్పుడు మేం ఎవరిని బెదిరించడం లేదు. వారంతట వారే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ప్రజలకు సేవ చేస్తున్న కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేసేందుకు వస్తున్నారు. నైతికంగా బీఆర్ఎస్‌కు ఇప్పుడు మమ్మల్ని అడిగే, మాట్లాడే హక్కు లేదు. సంక్షేమం, అభివృద్ధిలో చెప్పిన పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీలోకి పాత్రదారులుగా ఉండేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముందుకు వస్తున్నారు' అని అన్నారు.

## బ్రాహ్మణ సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్

చెప్పారు. 'వివేకానంద' పేరుతో విదేశీ విద్యా పథకం, 'శ్రీ రామానుజ' పేరుతో ఫీజు రీయంబర్స్ మెంట్ పథకం, 'వేదహిత' పేరుతో వేద పాఠశాలలకు వేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, ప్రతి నెల వేద శాస్త్ర పండితులకు గౌరవ వేతనం, ఔత్సాహిక పారిశ్రామిక, వ్యాపారవేత్తలకు ఆర్థిక ప్రోత్సాహం, బ్రాహ్మణ యువతకు పోటీ పరీక్షల శిక్షణ వంటి పథకాలను అమలు చేసి ఎంతోమంది పేద బ్రాహ్మణ కుటుంబాల్లో వెలుగులు నింపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం, విదేశీ విద్యా పథకం కింద 780 మంది పేద బ్రాహ్మణ విద్యార్థుల కోసం రూ.20 లక్షల చొప్పున ఖర్చు చేసింది. 436 మంది విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్స్ అందించింది. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకంగా 5,074 మందిని గుర్తించి, రూ.150 కోట్ల ఆర్థిక భరోసా కల్పించింది. ఇవే కాకుండా, బ్రాహ్మణుల గౌరవాన్ని మరింత పెంచేలా దేశంలోనే తొలిసారిగా, రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గోపనపల్లిలో రూ.12 కోట్లతో పది ఎకరాల విస్తీర్ణంలో విప్రహిత బ్రాహ్మణ సదన్ నిర్మించి, బ్రాహ్మణ సంక్షేమం విషయంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపింది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించింది. దీంతో సంక్షేమ పరిషత్ ద్వారా అమలు చేసే పథకాలు నిలిచిపోయాయి. ఇప్పటికైనా మీరు స్పందించి, ఎంతో మంది పేద బ్రాహ్మణులకు ఉపయోగపడే సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించాలని కోరుతున్నాను.

## ఒడిషా నైనీలో సింగరేణి తవ్వకాలు

ఆవశ్యకతను వివరించారు. 2017లోనే సింగరేణికి నైనీ గనులను కేటాయించారని తెలిపారు. తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ విషయాలకు సంబంధించి గత ప్రభుత్వంలో నాటి బొగ్గు గనుల మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి తాడిచర్ల బ్లాక్, నైనీ బ్లాక్‌లకు సంబంధించిన అడ్డంకులను తొలగించాల్సిందిగా విజ్ఞప్తి చేసినట్టు వివరించారు. నైనీ బ్లాకులో గనుల తవ్వకానికి పారిశ్రామిక, పర్యావరణ అనుమతులు సైతం వచ్చాయని తెలిపారు. అటవీ, ప్రైవేటు భూములను సింగరేణికి బదలాయించాల్సిన అంశం పెండింగ్‌లో ఉందని, ఈ సమస్య పరిష్కారం అయితే సింగరేణి తవ్వకాలను ప్రారంభిస్తుందని చెప్పారు. నైనీ బ్లాక్‌లో తవ్వకాలు చేపట్టడం వల్ల ఒడిశా యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి, పన్నుల రూపంలో రూ.600 కోట్ల వరకు ఒడిశా సర్కార్‌కు ఆదాయం సమకూరుతుందని వివరించారు. దీంతో భూముల బదలాయింపు, విద్యుత్తు, రహదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అక్కడి ఉన్నతాధికారులకు ఒడిశా సీఎం ఆదేశాలు జారీ చేశారు. అంగుల్ జిల్లాలోని సింగరేణికి కేటాయించిన నైనీ కోల్ బ్లాక్‌లో సింగరేణి కార్యకలాపాల ప్రారంభానికి సంబంధించి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని భట్టి విక్రమార్క.. రాష్ట్ర అధికారుల బృందంతో ఒడిశా సీఎంతో ఆ రాష్ట్ర సచివాలయంలో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఇంధన శాఖ ప్రధాన కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సీఎండీ బలరాం నాయక్, ఇంధన శాఖ ఓఎస్డీ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.సింగరేణికి నైనీ బొగ్గు బ్లాకుల ఆవశ్యకతను ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాంజీకి వివరించారు. 2017లోనే సింగరేణికి నైనీ గనులను కేటాయించారని.. తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ విషయాలకు సంబంధించి గత ప్రభుత్వంలో నాటి బొగ్గు గనుల మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి విజ్ఞప్తి చేసిన విషయాన్ని వివరించారు. అప్పుడు అందజేసిన వినతిపత్రాలను అందజేశారు. తాడిచర్ల బ్లాక్, నైనీ బ్లాక్‌లకు సంబంధించిన అడ్డంకులను తొలగించాల్సిందిగా విజ్ఞప్తి చేశామన్నారు. నైనీ బ్లాక్‌లో తవ్వకాలు చేపట్టడం వల్ల ఒడిశా యువతకు అధిక సంఖ్యలో ఉపాధి, పన్నుల రూపంలో రూ.600 కోట్ల వరకూ ఒడిశా సర్కారుకు ఆదాయం సమకూరుతుందని భట్టి.. ఒడిశా సీఎంకు వివరించారు. నైనీ బ్లాకులో గనుల తవ్వకానికి పారిశ్రామిక, పర్యావరణ అనుమతులు సైతం వచ్చాయని చెప్పారు. అటవీ, ప్రైవేట్ భూములను సింగరేణికి బదలాయించాల్సిన అంశం పెండింగ్‌లో ఉందని.. అది పరిష్కారమైతే సింగరేణి సంస్థ తవ్వకాలు ప్రారంభిస్తుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో భూముల బదలాయింపు, విద్యుత్, రహదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అక్కడి ఉన్నతాధికారులకు ఒడిశా సీఎం ఆదేశాలు జారీ చేశారు.

## ఆప్కో చేనేత అక్రమాలపై విచారణ జరిపిస్తాం

### చేనేత జౌళి శాఖ మంత్రి సవిత

అనంతపురం,జూలై12 : ఆప్కో చేనేతలో జరిగిన అక్రమాలపై చేనేత జౌళి శాఖ మంత్రి సవిత స్పందించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక నేతన్నలకు మరణ శాసనం రాశారని విమర్శించారు. గత 5 సంవత్సరాలుగా ఆప్కో, చేనేతలో జరిగిన కుంభకోణంపై విచారణ చేపడుతామని తెలిపారు. ఆప్కో చేనేత కార్మికులను స్వలాభం కోసం నాశనం చేశారన్నారు. పాధి లేక ఇతర ప్రాంతాలకు చేనేత కార్మికులు వలస వెళ్తున్నారన్నారు. చేనేత రంగాన్ని రాష్ట్రంలో నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. జరిగిన అన్నింటిపైనా విచారణ జరిపిస్తామన్నారు. నేతన్న నేస్తం పేరుతో వైసీపీ కార్యకర్తలకు నేతన్న నేస్తం ఇచ్చారన్నారు. సబ్సిడీపై ముడిసరుకు పనిముట్లు ఇస్తున్నామన్నారు. సొసైటీలను ఏర్పాటు చేసి చేనేత కార్మికులను ఆదుకుంటామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో వైసీపీ కార్యకర్తలకు పెద్ద పీటవేశారన్నారని వ్యాఖ్యలు చేశారు. తెలుగుదేశం ప్రభుత్వంలో అర్హులైన ప్రతి చేనేత కార్మికుడిని ఆదుకుంటామని మంత్రి సవిత హామీ ఇచ్చారు.

## అవినీతి నుంచి బయటపడేందుకు కెసిఆర్ యత్నాలు

తెలంగాణ ప్రజలు మోసపోయారన్నారు. నిరుద్యోగులను పోలీసుల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం అణిచి వేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్‌ను ప్రజలు వ్యతిరేకించారనటానికి లోక్‌సభ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. కార్యకర్తల పోరాటంతోనే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి 8సీట్లు వచ్చాయన్నారు. రైతులను మోసం చేసే విషయంలో బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తోందన్నారు కేంద్రమంత్రి బండి సంజయ్?..

## ఫోన్ ట్యాపింగ్ నిందితులకు ఎదురుదెబ్బ

ఛార్జిషీట్ నమోదు కానందున వారికి బెయిల్ ఇచ్చే అధికారం కోర్టుకు ఉందని నిందితుల తరఫు న్యాయవాదులు కోర్టుకు విన్నవించారు. వారి వాదనలపై అభ్యంతరం వ్యక్తం చేసిన పోలీసులు.. ఛార్జిషీట్ దాఖలు చేశామని, దాన్ని తిప్పి పంపినంత మాత్రాన అసలు దాఖలు చేయనట్టు కాదు అన్నారు. గురువారం ఇరువైపులా వాదనలు ముగియగా.. న్యాయమూర్తి ఇవాళ తీర్పు వెలువరించారు.

## ఎమర్జెన్సీపై కేంద్రపై కీలక నిర్ణయం

అని ప్రధాని పేర్కొన్నారు. రాష్ట్రపతి దేశవ్యాప్త ఎమర్జెన్సీ ని విధిస్తున్నట్లు 1975 జూన్ 25వ తేదీ అర్ధరాత్రి ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ ఆకాశవాణి ద్వారా ప్రకటించారు. రాయ్‌బరేలీ నుంచి లోక్‌సభకు ఆమె ఎన్నిక చెల్లదని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై షరతులతో కూడిన స్టే ఉత్తర్వును సుప్రీంకోర్టు వెలువరించిన కాసేపటికే ఇందిర ఈ సంచలనాత్మక నిర్ణయం తీసుకున్నారు. పార్లమెంటరీ కార్యకలాపాలకు దూరంగా ఆమె ఉండాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ క్రమంలోనే ఆమె ఎమర్జెన్సీ నిర్ణయం తీసుకున్నారు. అది సంచలనాత్మకం కావడంతోపాటు రాజకీయంగా ఇప్పటికీ తీవ్ర విమర్శలకు తావిస్తున్న విషయం తెలిసిందే. ఆమెను తొలగించేందుకు దేశవ్యాప్త ఉద్యమానికి జయప్రకాశ్ నారాయణ్ (జేపీ) పిలుపునిచ్చారు. విపక్ష నేతలైన జేపీ, ఆడ్వాణీ, వాజ్‌పేయీ, మొరార్జీ దేశాయ్ సహా అనేకమందిని ఎమర్జెన్సీ సమయంలో ఖైదు చేశారు. పత్రికాస్వేచ్ఛపై కోత సహా అనేక రకాలుగా ఆంక్షలకు కారణమైన ఎమర్జెన్సీని ముగిస్తూ.. ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు 1977 జనవరి 18న ఇందిర ప్రకటించారు. ఆ ఏడాది మార్చి 16 నుంచి 20 వరకు ఎన్నికలు నిర్వహించి, 21న అత్యయిక పరిస్థితిని ఎత్తివేశారు.

## బలమైన వ్యవస్థగా హైడ్రా రూపకల్పన

సూచించారు. . ఈ సందర్భంగా హైడ్రా విధివిధానాలపై చర్చ జరిగింది. హైడ్రా విధివిధానాలపై సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు వరకు 2 వేల చదరపు కి.మీ పరిధిలో హైడ్రా విధులు నిర్వహించేలా చూడాలని సీఎం ఆదేశించారు. ఇప్పటి వరకు జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న అనధికారిక హోర్డింగ్స్, ఫ్లెక్సీలు తొలగించాలి. అపరాధ రుసుము వసూలు బాధ్యత హైడ్రాకు బదలాయించాలని ఆదేశించారు. జోన్ల విభజనలో పోలీస్ స్టేషన్ పరిధులు,అసెంబ్లీ నియోజకవర్గ పరిధులు పూర్తిగా ఒకే జోన్‌లో వచ్చేలా జాగ్రత్త వహించాలన్నారు. నాళాలు, చెరువులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణల విషయంలో నిబంధనలు కఠినతరం చేసేలా అధ్యయనం చేయండని అధికారులను సీఎం ఆదేశించారు. హెచ్ఎండీఏ, వాటర్ వర్క్స్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, మున్సిపల్ విభాగాల మధ్య ఎప్పటికప్పుడు సమన్వయం ఉండేలా చూడాలి. ఒక బలమైన వ్యవస్థగా హైడ్రా ఉండాలి. అవసరమైతే ప్రత్యేక నిధులు కేటాయించే అంశాన్ని పరిశీలించండి. అసెంబ్లీ సమావేశాల్లోగా పూర్తిస్థాయి విధివిధానాలు రూపొందించండని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశించారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# పూర్వ వీఆర్వోల సమస్య పరిష్కారం చేస్తాం

## తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** వనపర్తి జిల్లాలో రైతు భరోసా పథకం పై ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి ఉన్నత సమావేశం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి హాజరైన రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని వనపర్తి జిల్లా పూర్వ విఆర్ఓలు కలిసి వినతిపత్రం అందజేశారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి మీ ఫైల్ సర్క్యులేట్ లో ఉంది త్వరలో మీ సమస్య పరిష్కారం అవుతుంది అని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పూర్వ విఆర్వోల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బచ్చలకూర పరమేశ్వర్, కిరణ్ కుమార్ రెడ్డి, కిషన్ రావు, స్వాతి, శ్రీశైలం, గోపాల్ రావు, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు



తెలంగాణ ముచ్చట్లు దేవరుప్పుల: బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు హెచ్ఎం అశోక్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని పెద్దమడూరు గ్రామ ఉన్నత పాఠశాలలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం హెచ్ఎం అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన హెచ్ఎం సుచిత్ర ఆనంద్ ఉపాధ్యాయులు భద్రయ్య శ్యామలాదేవి వాణిశ్రీలను గ్రామస్తులు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు వృత్తిలో భాగంగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి పాఠశాలకు చేసిన సేవలు మరవలేవని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు బి రవికాంత్ శివప్రసాద్ శ్రీనివాస్ ప్రవీణ్ కుమార్ ఆంజనేయులు పాండ్యా శ్రీనివాస్ గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధానంపై విద్యార్థులకు అవగాహన సదస్సు



**తెలంగాణ ముచ్చట్లు దేవరుప్పుల :** దేవరుప్పుల మండలం మాదాపురం గ్రామంలోని జేఎంజే ప్రైమరీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోని విద్యార్థులకు సోషల్ క్యాబినెట్ లీడర్స్ ఎలక్షన్స్ కార్యక్రమాన్ని శుక్రవారం పాఠశాల సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ హెచ్ఎం ఆరోగ్య మేరీ మాట్లాడుతూ.. ఎన్నికల విధానాన్ని విద్యార్థులకు తెలియ చేయడం కోసం ఈ కార్యక్రమాన్ని చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

## కండువా కప్పి ఆహ్వానించిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జూలై12తెలంగాణ ముచ్చట్లు :** రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో నేరుగా కలిసిన ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రకాశ గౌడ్ పార్టీలో చేరారు. శుక్రవారం సాయంత్రం ప్రకాష్ గౌడ్ అనుచరులతోపాటు మునిసిపల్ చైర్మన్, కార్పొరేటర్లు, ఎంపీపీలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకాష్ గౌడ్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇప్పటివరకు 8మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్



**తెలంగాణ ముచ్చట్లు దేవరుప్పుల:** దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన నర్రా కొండయ్య ఇటీవల మరణించగా శుక్రవారం పిఎసిఎస్ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలుకూరి నర్సయ్య,రెడ్డిరాజుల రమేష్,మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్,తోటకూరి రమేష్,చింత ఎల్లయ్య,పాము యాకన్న,కారు పోతుల వెంకన్న,జోగు పిచ్చయ్య,కారు పోతుల మహేందర్,జోగు ముత్తయ్య,తోటకూరి హన్మంతు,కారు పోతుల నరసయ్య,రెడ్డి రాజుల ఎల్లప్ప,గ్రామ యూత్ అధ్యక్షుడు తోటకూరి సందీప్,ఫతేపురం శేఖర్,లోడంగి రాజు,ఉప్పుల ప్రకాష్,గోడిశాల రాజు,ఆకుల సంతోష్,కాశ యకన్నా,ఆకుల చిన్న సంతోష్,కారు పోతుల విజయ్,నీరటి క్రాంతి,కొంగ నరేష్,చింత కిరణ్,తదితరులున్నారు.

# వనపర్తి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర మంత్రుల పర్యటన

## - రైతు భరోసా పై అన్నదాతల అభిప్రాయ సేకరణ తీసుకున్న క్యాబినెట్ సబ్ కమిటీ
## - రైతు భరోస పై తుది నిర్ణయం తీసుకోనున్న ప్రభుత్వం






**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** అన్నదాతల అభిప్రాయాల మేరకు రైతు భరోసా పై తుది నిర్ణయం తీసుకోనున్న రాష్ట్ర ప్రభుత్వం. రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని పంటల సహాయం ఏవిధంగా చేస్తే బాగుంటుంది అనే అభిప్రాయం స్వయంగా రైతుల నుండి తీసుకోవడానికి క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు రైతుల ముందుకు వచ్చారని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. క్యాబినెట్ సబ్ కమిటీ రైతు భరోసా అభిప్రాయ సేకరణలో భాగంగా శుక్రవారం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా రైతులతో వనపర్తి జిల్లా సమీకృత కార్యాలయ సముదాయం సమావేశం మందిరంలో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రసంగిస్తూ ప్రభుత్వ ఆర్థిక ఇబ్బందులో ఉన్నప్పటికీ వ్యవసాయ రంగాన్ని చిన్న సన్న కారు రైతులకు కాపాడుకునేందుకు రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి కృషి చేస్తుందని అన్నారు. ఇది రైతు ప్రభుత్వం కాబట్టి రైతు భరోసా కార్యక్రమాన్ని ఏ విధంగా అమలు చేయాలి ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలి కౌలు రైతులకు ఏ విధంగా న్యాయం చేయాలి అనే విషయాలను రైతుల ద్వారా అభిప్రాయ సేకరణ గురించి శాసనసభలో పెట్టి అందరికీ ఆమోదంతో ఈ విధానాలు ఖరారు చేయడం జరుగుతుందని అన్నారు.

# ముంపు గ్రామాలకు పక్కా ఇంటి స్థలాలను కేటాయించాలి

## బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్ కుమార్



**తెలంగాణ ముచ్చట్లు (నూగురు) వెంకటాపురం ములుగు జిల్లా :** మండలంలో వెంగళరావు పేట గ్రామం వర్షాకాలం ముంపుకు గురయ్యే ప్రాంతంలో నివసించే వారికి ఇంటి స్థలాలు కేటాయించాలని వరదల సమయంలో వెంగళరావు పేట, టేకుల బోరు, తురసవానిగూడెం అనేగ్రామాలు ముంపు కి గురి కావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు దీనిపై అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతూ బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు మండల తాసిల్దార్ ఆఫీస్ లో సీనియర్ యు డి సి కి వెంగళరావుపేట గ్రామస్తులు శుక్రవారం నాడు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా వర్షాకాలంలో పక్కనే ఉన్న బలకట్టు వాగు ఉప్పొంగడంతో తన గ్రామం ముంపుకు గురవుతుందని అలా అయినప్రతిసారి తమ గ్రామానికి అనుకున్న వెంకటాపురం మండల కేంద్రంలో తల దాసుకుంటున్నాం అని తమ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తమకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని యు డి సి ని కోరారు ఇందులో భాగంగా దళిత మోర్చా అధ్యక్షులు కోగి ల శ్రీను ఎస్ టి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కుంజ నరేంద్ర బట్ట రవికుమార్ బట్ట సురేష్ సదనపల్లి నాగేశ్వరరావు మాటూరి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల విద్యా జ్యోతి పథకం ఎటుబాయే

## - విద్యార్థులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
## - లేనిపక్షంలో విద్యార్థుల తరపున ఉద్యమిస్తాం, డి ఈ ఓ ఆఫీసు లను ముట్టడికి పిలుపునిస్తాం
## -బీఆర్ఎస్ నాయకులు పానుగంటి సురేష్ కుమార్



**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన విద్యా జ్యోతి పథకం ఎటుబాయే అని వనపర్తి జిల్లా బీఆర్ఎస్ నాయకులు సురేష్ కుమార్ ప్రశ్నించారు. శుక్రవారం వనపర్తి జిల్లాకు రైతు భరోసా పై సమావేశానికి వచ్చిన మంత్రివర్గ ఉపసంఘానికి, మరియు కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వాన్ని ఇచ్చిన హామీలు ఎటుబాయే అని డిమాండ్ చేశారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల్లో ఉండబడే విద్యార్థిని విద్యార్థులకు విద్యా జ్యోతి పథకం ద్వారా పదవ తరగతి నుండి పీహెచ్డీ వరకు చదివే విద్యార్థిని విద్యార్థులకు విద్యా సంవత్సరం మొదలవంగానే మొదటి నెలలోనే ఆ తల్లిదండ్రుల ఖాతాలోకి విద్యా జ్యోతి పథకం ద్వారా పదవ తరగతి పాసైన విద్యార్థులకు 10,000 రూపాయలు ఇంటర్ పాస్ అయిన విద్యార్థులకు 15వేల రూపాయలు డిగ్రీ పూర్తి చేసిన వారికి 25 వేల రూపాయలు పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన విద్యార్థులకు 1లక్ష రూపాయలు పీహెచ్డీ పాసైన విద్యార్థులకు 5 లక్షల రూపాయలు ఎటుబాయే అని మేము సూటిగా వచ్చే అతిథులను అడుగుతా ఉన్నాం. అయ్యా ముఖ్యమంత్రి వర్యులు మరియు విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు విద్య వైద్యానికి మొదటి ప్రాధాన్యం ఇస్తానని మాట్లాడిన రేవంత్ రెడ్డి గారు మరియు మల్లు భట్టి విక్రమార్క గారు విద్య ఎటుబాయే వైద్య మేటు పాయే తక్షణమే వాటిని అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, డి ఈ ఓ ముట్టడిస్తామని బీఆర్ఎస్ తరపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

# భూములిస్తే అనంతలో ఎయిర్‌పోర్టు

## సమీక్షలో వెల్లడించిన మంత్రి రామ్మోహన్ నాయుడు

**అమరావతి,జూలై12తెలంగాణ ముచ్చట్లు :** అనంతపురంలో అనువైన భూమి చూపితే విమానాశ్రయం ఏర్పాటుపై అధ్యయనం మొదలుపెడతామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు పేర్కొన్నారు. ఉద్యాన ఉత్పత్తుల ఎగుమతుల కోసం ఇక్కడ ఎయిర్‌పోర్టు ఏర్పాటుచేయాలని రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, స్థానిక ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, బీకే పార్థసారథి ఇటీవల చేసిన విజ్ఞప్తిపై ఆయన స్పందించారు. విమానాశ్రయానికి కావాల్సిన భూమి చూపితే తదుపరి కార్యాచరణ చేపడతామన్నారు. ఇందుకు 1,200 ఎకరాలు అవసరమవుతాయని పేర్కొన్నారు. గన్నవరం విమానాశ్రయం అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎయిర్ పోర్ట్ అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గన్నవరం ఎయిర్ పోర్ట్ అంతర్జాతీయ టెర్మినల్ పనులు గత ప్రభుత్వం హయాంలో అటకెక్కాయి.. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలు అధికారంలో ఉండి విమానాశ్రయాన్ని అభివృద్ధి చేయకపోవడం దారుణమని విమర్శించారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎయిర్ పోర్ట్ టెర్మినల్ అభివఅద్ధి పనులను సంవత్సరంలోపు పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని ఎంపీ కేశినేని చిన్ని వెల్లడించారు. ఇక, కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడుతో మాట్లాడుతూ.. గన్నవరం ఎయిర్ పోర్టు అభివృద్ధికి కృషి చేసి రాష్ట్రంలో నెంబర్ వన్ స్థాయిలో నిలుపుతామన్నారు. విమానాశ్రయం అభివృద్ధికి అను విధాలుగా కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో పనులను ఎయిర్ పోర్టుల్లో సందర్శించి సమీక్షించారు.. పనుల్లో జాప్యం ఉంటే కాంట్రాక్టర్లను మార్చాలి.. అంతేగాని గత వైసీపీ ప్రభుత్వం ఐదు సంవత్సరాలు ఎయిర్ పోర్ట్ పనులు నిలిపి వేసి చోద్యం చూశారని కేంద్రమంత్రి మండిపడ్డారు. మా ఎన్డీయే ప్రభుత్వంలో కేవలం 9 నెలలోనే ఎయిర్ పోర్ట్ ను అంతర్జాతీయ టెర్మినల్స్ ను పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామన్నారు. ఎయిర్ పోర్టులో అంతర్జాతీయ టెర్మినల్ పనులు సమీక్షించి అధికారులకు దిశా నిర్దేశర చేశారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక
శనివారం 13 -07- 2024



# సిపిఎం నాయకుల పై పెట్టిన అక్రమ కేసు కొట్టివేత

## - ప్రజా పోరాటాలు చేస్తున్న వారిపై అక్రమ కేసులు పెట్టవద్దు -సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రం - పేద ప్రజలకు రక్షణగా చట్టాలు ఉండాలి -సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** సిపిఎం నాయకుల పై పెట్టిన అక్రమ కేసును శుక్రవారం నాడు కోర్టులో కొట్టు వేయడం జరిగింది. గత పది సంవత్సరాల క్రితం సిపిఎం నాయకులు పై తిరుమల పాలెం పోలీస్ స్టేషన్లో 26 మందిపై పెట్టిన కేసు, ఫైనల్ జడ్జిమెంట్ ఇవ్వటం జరిగింది. ఈ జడ్జిమెంట్లో జడ్జి ఈ కేసును తప్పుడు కేసుగా భావించి కొట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వైవిక్రమ్ మాట్లాడుతూ ప్రజా పోరాటాలు చేస్తున్న వారిపై అక్రమ కేసులు పెట్టవద్దని ఆయన సందర్భంగా పోలీసు వారికి విజ్ఞప్తి చేశారు...ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ చట్టాలు పేదవాళ్లకు ఉపయోగపడేవిగా ఉండాలని, కోర్టుపై నమ్మకాన్ని పెంచే విధంగా తీర్పులు ఉండాలని ఆయన సందర్భంగా అన్నారు. ఈ కేసులో సిపిఎం మాజీ జిల్లా నాయకులు కన్నెగంటి నరసయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రం, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్, మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, అంగిరేకుల నరసయ్య, మాజీ రూరల్ జడ్పిటిసి పెరుమలపల్లి మోహన్ రావు, సిపిఎం సీనియర్ నాయకులు ఎస్డిజియావుద్దీన్,రావుల వెంకటరామిరెడ్డి,చామకూరి బాబు, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు లిక్కి బాలరాజు, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కొలిచలం స్వామి, తుళ్లూరు నాగేశ్వరరావు, పద్మనాభల సుధాకర్, బింగి రమేష్, టిఆర్ఎస్ నాయకులు మంచి నాయక్, బోడ బాలు, సిపిఎం తిరుమలాయపాలెం గ్రామ నాయకులు రాములు



ముత్తయ్య, కొమ్ము శీను తదితరులు పై ఈ కేసు నమోదు కావడం జరిగింది. గత పది సంవత్సరాలుగా ఈ 27 మంది ఈ కేసు కోసం తిరగా ఒకరు మృతి చెందారు. ఈ కేసును ప్రముఖ లాయరు టెంకటి వెంకటేశ్వర్లు వాదించి గెలిపించగా, వారికి సహాయకులుగా ముమ్మడి సతీష్, ఉండి ఈ కేసును గెలిపించారు. వారికి సందర్భంగా సిపిఎం మండల కమిటీ నుంచి ధన్యవాదాలు తెలియజేశారు.

# దుగ్గి కృష్ణను పరామర్శించిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఇటీవల గుండె సంబంధిత వ్యాధితో అనారోగ్యానికి గురై స్టంట్ వేయించుకొని, చికిత్స చేయించుకున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గి కృష్ణను వారి స్వగృహంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పరామర్శించారు. పాలకుల వ్యతిరేక విధానానికి, ఆదివాసి గిరిజనుల హక్కుల కొరకు ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్న దుగ్గి కృష్ణ త్వరగా కోలుకోవాలని మల్లి బాబు యాదవ్ ఆకాంక్షించారు. వారికి మనోధైర్యం కల్పించారు. కామేపల్లి మండలం లోని కొర్ర తండా గ్రామ మాజీ సర్పంచ్ అజ్మీర అర్జున్ మాతృమూర్తి అజ్మీర ద్వాళి అనారోగ్యంతో గురువారం మరణించారు. శుక్రవారం నాడు వారి చిత్ర పటానికి పూలమాల వేసి మల్లిబాబు యాదవ్ ఘనంగా నివాళులు అర్పించారు. వారిఆత్మ కు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మనోడిర్యం కల్పించారు.ఈ కార్యక్రమం లో ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాడిబండ్ల ప్రసాద్, మేకల మహేష్,బాబు అజ్మీరా రాందాస్, కొర్ర రాములు, నల్లమోతు వెంకటనరసయ్య, భూక్యా సుమన్ భూక్యా సీతారాములు, అజ్మీరా కృష్ణ, అజ్మీరా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# గిరిజనుల సంక్షేమం కోసం జాతీయ స్థాయిలో ఎస్టీ కమిషన్ పనిచేస్తుంది

## -జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్




**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** గిరిజనుల సంక్షేమం కోసం జాతీయ స్థాయిలో ఎస్టీ కమిషన్ పనిచేస్తుందని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి గిరిజనుల కోసం అమలవుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ, మహిళా-శిశు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి, వైద్య, ఆరోగ్య, పోలీస్, మిషన్ భగీరథ, ఎస్టీ సబ్ ప్లాన్ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ మాట్లాడుతూ, గిరిజన సంక్షేమం, అభివృద్ధి కోసం అధికారులు కృషి చేయాలన్నారు. గిరిజన హాస్టళ్లను గురుకులాలుగా మార్చి, సౌకర్యాలు కల్పించాలన్నారు. ఎస్సి, ఎస్టీ విద్యార్థులు అడిగిన చోట్ల, ప్రవేశ పరీక్షలతో సంబంధం లేకుండా సీట్లు కేటాయించాలన్నారు. డా. అంబెద్కర్ ఓవర్సీస్ విద్యా పథకం అమలుపై పూర్తి నివేదిక సమర్పించాలన్నారు. ట్రైకార్ పథక లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలన్నారు. పోడు పట్టాలపై విషయమై చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. కొన్నిచోట్ల పోడు సాగు చేస్తున్న పట్టాలు లేవని, పరిశీలించి న్యాయం చేయాలన్నారు. అంగన్వాడీ లకు భవనాలు, వసతులు కల్పించాలన్నారు. గిరిజన వికాసంపై గిరిజనుల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలల్లో పరిశుభ్రంగా ఉంచే స్వీపర్లు లేరని, క్లినింగ్, నిర్వహణకై చర్యలు తీసుకోవాలని అన్నారు. భూసార పరీక్షల వివరాలు సమర్పించాలన్నారు. గిరిజనుల కేసులపై వెంటనే స్పందించాలన్నారు. సింగరేణి, ఏన్కూరు మండలాల్లో మిషన్ భగీరథ పనులు చేపట్టిన వారికి బిల్లులు రాలేదని, వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్టీ సబ్ ప్లాన్ క్రింద ఎన్ని నిధులు మంజూరు అయినది, ఖర్చు, మిగులుపై పూర్తి నివేదిక సమర్పించాలన్నారు. గిరిజన భవన్ నిర్వహణ చేపట్టి, వాడుకలో తేవాలన్నారు. తండాలు, గ్రామ పంచాయతీ గా మారిన చోట, భవనాలు నిర్మించాలని, ఉపాధిహామీ సిబ్బంది నియామకానికి చర్యలు చేపట్టాలన్నారు. గిరిజనుల సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కమీషన్ సభ్యులు తెలిపారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, వివిధ శాఖల ద్వారా గిరిజన సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర పథకాల అమలు జరుగుతుందన్నారు. ఆర్వోఎఫార్ క్రింద 2022 లో క్రొత్త దరఖాస్తులు స్వీకరించి 6589 మందికి 13 వేల ఎకరాల భూమికి పట్టాలు ఇచ్చామన్నారు. ఎకో టూరిజంలో గిరిజనులకే ఉపాధి కల్పిస్తున్నట్లు ఆయన అన్నారు. గిరివికాసం క్రింద 318 బోర్లు, అవసరమైన చోట్ల విద్యుత్ లైన్లు, మంజూరు చేశామన్నారు. జిల్లాలో 4800 మంది ఎస్టీ లకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. 24647 మంది గిరిజనులకు ప్రతినెలా రూ. 6.85 కోట్ల చేయూత పెన్షన్లు అందిస్తున్నామన్నారు. 18202 మంది గిరిజనులకు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కు రూ. 21.86 కోట్లు ఇచ్చామన్నారు. ఉపాధి హామీ క్రింద గత సంవత్సరం రూ. 26.57 కోట్లు వేజ్ పేమెంట్ క్రింద గిరిజన కుటుంబాలకు అందజేశామన్నారు. జిల్లాలో 1216 పాఠశాలల్లో 60380 మంది విద్యార్థులు ఉండగా, ఇందులో 19181 మంది గిరిజన విద్యార్థులు ఉన్నారని, 4346 మంది ఉపాధ్యాయులు ఉండగా, 669 గిరిజన ఉపాధ్యాయులు ఉన్నట్లు తెలిపారు. పిల్లలకు యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, బోధన ఉచితంగా అందిస్తున్నామన్నారు. అన్ని పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ద్వారా బోధన జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 59500 మంది గిరిజన రైతులు ఉన్నట్లు, వారందరికీ పథకాల లబ్ది అందిస్తున్నట్లు ఆయన అన్నారు. పోలీస్ శాఖ ద్వారా 11 ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు కాగా, 6 కేసుల్లో విచారణ పూర్తి చేసినట్లు, మిగిలినవి విచారణలో ఉన్నట్లు తెలిపారు. 2020 నుండి ఇప్పటి వరకు 121 కేసుల్లో పరిహారం అందించినట్లు కలెక్టర్ అన్నారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కి వేగంగా పథకాలు అమలుచేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి విజ్ఞాపణలు తీసుకొని వచ్చిన వారినుండి, విజ్ఞాపణలు తీసుకొని, సంబంధిత అధికారులకు పరిష్కార చర్యలు చేపట్టాలని కమీషన్ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, అదనపు డిసిపి నరేశ్ కుమార్, డిఆర్వో ఎం. రాజేశ్వరి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి విజయలక్ష్మి, జిల్లా అధికారులు, గిరిజన సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు

## ప్రశ్నిస్తే కేసులు పెట్టి వేధింపులు

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

**వరంగల్,తెలంగాణ ముచ్చట్లు : జూలై12 :** రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పాలనలో హత్యలు, నేరాలు పెరిగిపోయాయని విమర్శించారు. హామీలపై నిలదీస్తే అధికార పార్టీ నేతలు పోలీసులతో వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన నర్సంపేటలో మీడియాతో మాట్లాడారు. గిరిజన కుటుంబంపై దాడి ఘటనతో పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతున్నదని చెప్పారు. ప్రశ్నిస్తే థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలైనా ఆ పార్టీ స్థానిక ఎమ్మెల్యేలు ఉమ్మడి వరంగల్ జిల్లాకు పైసా నిధులు తేలేదని విమర్శించారు. కాంగ్రెస్ నేతల అడుగులకు మడుగులొత్తే అధికారులకు పోస్టింగులు ఇస్తున్నారని ఆరోపించారు. విచ్చలవిడిగా పోలీస్ అధికారుల బదిలీలు జరుగుతున్నాయని చెప్పారు. కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉందని తెలిపారు. కాంగ్రెస్ నేతలకు కమీషన్లు, పంపకాల మీద ఉన్న దృష్టి పాలనపై లేదని విమర్శించారు. గ్రామాల్లో ఆ పార్టీ నేతల వేధింపులు పెరిగాయన్నారు. ఏ పోలీస్ స్టేషన్ చూసినా రోజూ వందలమంది కనిపిస్తున్నారని చెప్పారు. పోలీసు పోస్టులను కాంగ్రెస్ నేతలు బేరాలకు పెట్టారని ఆరోపించారు. ఏ కార్యకర్తకు కష్టమొచ్చినా ఉమ్మడి జిల్లా నేతలంతా వస్తారని చెప్పారు. ఎక్కడ అన్యాయం జరిగినా నిలదీస్తామన్నారు.

# ముగిసిన కురియన్ కమిటీ పర్యటన

## ఎన్నికల ఫలితాలపై చర్చించి ఆరా

**హైదరాబాద్,జూలై12తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై ఆరా తీసేందుకు హైదరాబాద్‌కు వచ్చిన కురియన్ కమిటీ రెండ్రోజుల పర్యటన ముగిసింది. రాష్ట్రానికి చెందిన ఎంపీలు, ఎంపీ అభ్యర్థులు, ఎమ్మెల్యేలు, అసెంబ్లీ నియోజకవర్గ ఇంఛార్జిలు, డీసీసీ అధ్యక్షులతో భేటీ అయిన కురియన్ కమిటీ సభ్యులు.. అప్పటి రాజకీయ పరిణామాలపై ఆరా తీశారు. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగిన కమిటీ భేటీకి నాయకులంతా హాజరై వారి అభిప్రాయాలు తెలియజేశారు. మొదటి రోజు 16 లోక్‌సభ అభ్యర్థుల నుంచి అభిప్రాయాలు తీసుకున్న కమిటీ.. శుక్రవారం అనేక మంది నాయకుల అభిప్రాయాలను సేకరించింది. కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కి ఎక్కు మెజార్టీ వచ్చిందని కమిటీకి చెప్పినట్లు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మీడియాకు తెలిపారు. కురియన్ కమిటీని కలిసి భువనగిరి పార్లమెంట్ పరిధిలోని రాజకీయ పరిణామాలపై వివరించినట్లు మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి వెల్లడించారు. తన లక్ష్యం ఒకటి నెరవేరిందని, కేసీఆర్‌ను జైలుకు పంపాల్సిన లక్ష్యం నెరవేరాల్సి ఉందని చెప్పారు. భారాసలో ఎవరూ ఉండరన్న ఆయన.. హరీశ్‌రావు భాజపాలోకి వెళ్తారని జోష్యం చెప్పారు. జగదీశ్ రెడ్డి కాంగ్రెస్‌లోకి వస్తే తీసుకోబోమని స్పష్టం చేశారు. నిజామాబాద్‌లో ఏం జరిగిందో కమిటీకి తెలియజేసినట్లు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చెప్పారు.

# ఇక కెసిఆర్‌ను జైలుకు పంపడమే మిగిలింది

## ఎమ్మెల్యే రాజగోపాల్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్,జూలై12తెలంగాణ ముచ్చట్లు :** తన ఏకైక లక్ష్యం నెరవేరిందని.. ఇంకో లక్ష్యం మాజీ సీఎం కేసీఆర్‌ని జైలు పంపడమేనని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ సమాధి అయ్యిందని విమర్శించారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ - బీఆర్ఎస్ కుటుంబ పార్టీ అని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. గాంధీభవన్‌లో శుక్రవారం రాజగోపాల్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్‌లో అందరికీ స్వేచ్ఛ ఉంటుందని.. బీఆర్ఎస్‌లో ఎవ్వరూ ఉండరని స్పష్టం చేశారు. మాజీ మంత్రి హరీష్ రావు బీజేపీలోకి పోతారని విమర్శించారు. జగదీశ్ రెడ్డిని తాము చేర్చుకోమని ఆయన జైలుకు పోయే వ్యక్తి అన్నారు. జైల్‌కి పోయే వ్యక్తులను తాము పార్టీలో చేర్చుకోమని తేల్చిచెప్పారు. కురియన్ కమిటీని కలిశానని పార్లమెంట్ ఎన్నికలు ఏవిధంగా జరిగాయని తనను కమిటీ అడిగిందని చెప్పారు. భువనగిరి ఇన్‌చార్జిగా మెజార్టీతో గెలిపించానని కమిటీకి చెప్పానని అన్నారు. భువనగిరిలో బీజేపీ గెలుస్తుందని టాక్ ఉంది కానీ తాను ఇన్‌చార్జ్‌గా వెళ్లాక పరిస్థితులు మారి కాంగ్రెస్ అభ్యర్థి గెలిచారని గుర్తుచేశారు.ఆరుగురు ఎమ్మెల్యేలు, ఒక అభ్యర్థి కలిసి కట్టుగా పని చేశామన్నారు. రెండు లక్షల మెజార్టీ వచ్చిందని కమిటీకి చెప్పానని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తెలిపారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU TELTEL12273 తెలుగు దిన పత్రిక

# ఆశ్రమ పాఠశాలల్లో సదుపాయాలు కల్పించాలి

## -జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుస్సేన్





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఆశ్రమ పాఠశాలల్లో సదుపాయాలు కల్పించాలని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ అన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం లోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు తనిఖీ చేశారు. డార్మెటరీ, డైనింగ్, కిచెన్, టాయిలెట్లు పరిశీలించారు. 432 మంది విద్యార్థినులకు వసతికి భవనం సరిపోవడం లేదని, అదనపు గదుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కిచెన్ లో స్టీమ్ తదితర వస్తువులు పనిచేయక ఉండడం చూసి, వెంటనే మరమ్మత్తులు చేపట్టి, వినియోగం లోకి తేవాలన్నారు. త్రాగునీటి ఆర్వో ప్లాంట్ విషయమై మరమ్మత్తులకు చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణం పూర్తయి, వాడకంలో లేని టాయిలెట్ బ్లాక్ విషయమై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. పరిశుభ్రతను పాటించాలని, పాఠశాల లోపల, ఆవరణలో నీరు నిల్వకుండా చూడాలని, వర్షాకాలం దోమల నియంత్రణకు జాగ్రత్తలు చేపట్టాలని ఆయన అన్నారు. విద్యార్థినులతో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం, బోధన గురించి అడిగారు. పిఇటి, తెలుగు ఉపాధ్యాయులు లేరని బాలికలు తెలుపగా వెంటనే చర్యలు తీసుకోవాలని కమీషన్ సభ్యులు అన్నారు. చదువు ప్రాముఖ్యత వివరిస్తూ, చదువుపై దృష్టి పెట్టాలని, చక్కగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, ట్రైకార్ నోడల్ అధికారి శంకర్ రావు, సహాయ గిరిజన సంక్షేమ అధికారి జహీరోద్దీన్, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, గిరిజన సంక్షేమ శాఖ డిఇ రాజు, వార్డెన్ రమా కుమారి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొనేవారు తమ వివరాలు పంపాలి

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఆగస్టు 3 లోగా ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొనేవారు తమ వివరాలు పంపాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఇంటింటా ఇన్నోవేటర్ 2024 సంవత్సరానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం ప్రస్తుతం 2024 ఎడిషన్ ఇంటింటా ఇన్నోవేటర్ ప్రోగ్రాం కోసం దరఖాస్తులను స్వీకరిస్తుందని, అన్ని వర్గాలలో ఉన్న ఆవిష్కర్తలు, జిల్లాలోని గ్రామీణ, పట్టణ ఔత్సాహికులు ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం చక్కని వేదికగా నిలుస్తుందని అన్నారు. గ్రామీణ ఆవిష్కర్తల సాధికారతపై దృష్టి సారించి 33 జిల్లాలు అన్నిటిని కవర్ చేయాలని, మూడు వేలకు పైగా ఎక్కువ గ్రామ పంచాయతీలతో నిమగ్నం కావాలని, కోటికి పైగా గ్రామీణ ప్రజలతో అనుసంధానించాలని ఇంటింటా ఇన్నోవేటర్ 2024 లక్ష్యంగా పెట్టుకుందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత సంవత్సరం కొత్తగా జిల్లాకు ఒకరు చొప్పున 33 మంది యువ నిపుణులతో కూడిన ప్రత్యేక బృందాన్ని ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి నియమిస్తుందని, ఇన్నోవేషన్ మిత్రులుగా జూలై నుంచి సెప్టెంబర్ వరకు సమన్వయకర్తలుగా పని చేసి జిల్లా అధికారులు, పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలు, గ్రామీణ ప్రజలతో, విభిన్న వాటాదారులతో నిమగ్నం అవడంలో కీలకపాత్ర పోషిస్తారని అన్నారు. ఈ ప్రదర్శనలో పాల్గొనడానికి అన్ని రంగాల, వర్గాల ఆవిష్కరణలను ప్రోత్సహించడం జరుగుతుందని, గ్రామీణ, విద్యార్థుల, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు , సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలలో ఆవిష్కరణలు మొదలగునవి అంగీకరించబడతాయని కలెక్టర్ తెలిపారు. ఆవిష్కర్తలు తమ ఆవిష్కరణకు సంబంధించిన ఆవిష్కరణ యొక్క నాలుగు చిత్రాలు (హైరిజల్యూషన్), ఆవిష్కరణ విధులను ప్రదర్శించే రెండు వీడియోలు, 100 పదాలలో ఆవిష్కరణ వివరణ, ఆవిష్కర్త పేరు, ఫోన్ నెంబర్, వయస్సు, ప్రస్తుత వృత్తి, గ్రామం పేరు, జిల్లా పేరు తదితర వివరాలను వెంటనే 9100678543 కి వాట్సాప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇన్నోవేటర్స్ నుండి దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేదీ 3 ఆగస్ట్ అని, అందుకున్న దరఖాస్తుల నుండి మొదటి షార్ట్‌లిస్ట్ తరువాత ప్రతి జిల్లా నుంచి ఆవిష్కరణలు ప్రదర్శనకు ఎంపిక చేయబడుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఇంటింటా ఇన్నోవేటర్ జిల్లా కోఆర్డినేటర్ జి. రాకేష్, తదితరులు పాల్గొన్నారు.




# మొక్కలు నాటి సంరక్షించండి

## ఇది అందరి బాధ్యతగా గుర్తించండి - హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ,జూలై12 : సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య పిలుపునిచ్చారు. శుక్రవారం కాకతీయ వైద్య కళాశాలలో ట్రైబ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 75వ వన మహోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కే ఎన్ ఆర్ యు హెచ్ ఎస్ రిజిస్ట్రార్ డాక్టర్ సంధ్య , కెయంసి ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాం కుమార్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సురేందర్, విశ్రాంత డిఎఫ్ఓ పురుషోత్తం , డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, శ్రవణ్ లతో పాటు వైద్య విద్యార్థులతో కలిసి కేయంసి ఆవరణలో జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తామని వైద్య విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భవిష్యత్తు తరాల మనగడ కోసం కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించేందుకు గాను విరివిగా మొక్కలు నాటాలని కోరారు. ఒక యజ్ఞం లా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపు నిచ్చారు. చెట్లను పెంచడం ద్వారానే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని అన్నారు. మొక్కల పెంపకం ఆవశ్యకత గురించి ప్రజా చైతన్య కార్యక్రమాలను నిర్వహించాలని వైద్య విద్యార్థులకు సూచించారు. కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ సంధ్య మాట్లాడుతూ మానవ మనుగడకు చెట్లే మూలా ధారమనే విషయాన్ని గుర్తించి ప్రతి పౌరుడు మొక్కలను నాటాలని సూచించారు. కెయంసి ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సవాల్‌గా స్వీకరించి వన మహోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెయంసి జూనియర్ డాక్టర్ల సంఘం అధ్యక్షులు డాక్టర్ అజయ్ కుమార్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మెడికల్ స్టూడెంట్స్ విభాగం రాష్ట్ర కార్యదర్శి అశ్విని నవదీప్, జూనియర్ డాక్టర్లు, వైద్య విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని పెద్ద ఎత్తున మొక్కలు నాటారు.

# సమీకృత వ్యవసాయం ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు

## -జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్







**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** శుక్రవారం ములకలపల్లి మండలం కొత్తూరు గ్రామం లోని సోయం కృష్ణ అనే రైతు వేసిన మునగ నర్సరీను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా మునగ పంటను వేస్తున్న వారికి అన్ని విధాలుగా ప్రోత్సాహకాలు, సబ్సిడీ లు అందుతాయని అదేవిధంగా పంట చేనులో ఫారం పాండ్లు ఎనర్జీఎస్ ద్వారా తీయించడం జరుగుతుందని ఈ ఫారం పాండ్లలో రైతు చేపల పెంపకం చేసుకుంటే లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. అనంతరం తేనెటీగలు పెంపకం తో పాటు సమీకృత వ్యవసాయం చేస్తున్న చంద్రావు రైతు తోటను కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా రైతు సమీకృత వ్యవసాయ క్షేత్రంలో భాగంగా పామాయిల్ తోటలో పామాయిల్ తోట తో పాటు జామ పంటను పరిశీలించి దీనితోపాటు మునగ సాగు కూడా చేపట్టాలని సూచించారు. పశు సంరక్షణలో భాగంగా పశువుల పెంపకం తో పాటు వాటి పేడతో స్వయంగా ఎరువులు తయారు చేస్తూ తోటలకు ఎరువుగా ఉపయోగించడం ఆయన తెలుసుకున్నారు. మరియు పామాయిల్ తోటలోనాటు కోళ్ల పెంపకాన్నిపరిశీలించారు. అనంతరం కలెక్టర్ చంద్రావు దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఒక పంట మీదనే ఆధారపడకుండా సీజన్ వారీగా పంటలను పండిస్తూ, ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు. ములకలపల్లి మండలం పాతూరు కి చెందిన ఈదర మురళి అనే రైతు చేపల చెరువుతోపాటు బంతి సాగును పరిశీలించిన కలెక్టర్ రైతులందరూ ఈ విధంగా సమీకృత వ్యవసాయం చేయడం ద్వారా అధిక లాభాలు పొందాలి అని తెలియజేశారు. ప్రతి గ్రామపంచాయతీలో అజోలా పెంపకం చేపట్టి వరి పంట వేసే రైతులందరికీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దీని ద్వారా రైతులకు ఎరువుల వినియోగం తగ్గుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నాయుడు సత్యనారాయణకు చైర్మన్ పదవి రావడం పట్ల కృతజ్ఞతలు..

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతేపల్లి భాస్కర్ రావు, వేమిశెట్టి నాగన్న..

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** వైరాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయుడు సత్యనారాయణకు తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ పదవి రావడం హర్షనీయమని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతేపల్లి భాస్కర్ రావు, వేమిశెట్టి నాగన్న అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు కాంగ్రెస్ పార్టీలో పనిచేసినందుకు గుర్తింపుకు చైర్మన్ పదవి దక్కిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో అంకితభావంతో పని చేస్తే పదవులు వరిస్తాయన్నారు. ఈ పదవికి ఎంపిక చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ లకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# సీఎం చంద్రబాబు కృషి వల్లనే కృష్ణ డెల్టా రైతులు సుభిక్షం









గుడ్లవల్లేరు, తెలంగాణ ముచ్చట్లు : గుడ్లవల్లేరు ఛానల్ వద్ద శుక్రవారం గోదావరి నీటికి పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ గుడివాడ మాజీ ఎమ్మెల్యే వెంకటే శ్వరరావులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రైతులతో కలిసి డెల్టా దిగువ ప్రాంతాలకు త్రాగు మరియు సాగునీరు విడుదల చేశారు.అనంతరం జరిగిన సభలో రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నాడు ముందు చూపుతో చంద్రబాబు పట్టిసీమ కట్టకుంటే.... డెల్టా ప్రజలు త్రాగునీటికి కూడా కష్టపడాల్సి వచ్చేది. రైతులు, ప్రజలు ఇబ్బంది పడకూడదని లక్ష్యంతో సీఎం చంద్రబాబు నిరంతరం కృషి చేస్తారు.దుర్మార్గ వైకాపా ప్రభుత్వం...గోదావరి నీటిని సముద్రంపాలు చేసింది. అసమర్థ వైకాపా ప్రభుత్వానికి వాటర్ మేనేజ్మెంట్ చేతకాక పోవడంతో రైతులు ఎంతో నష్టపోయారు. గ్రామాల్లో త్రాగునీటి చెరువులు నిండిన తర్వాత... పొలాలకు నీటిని వినియోగించుకోవాలని ఆయన కోరారు.మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం నీటి సంఘాలను నిర్వీర్యం చేయడంతో ఎక్కడికక్కడ కాలువల్లో సమస్యలు తిష్ట వేశాయి.రైతాంగానికి నీరు అందించేవారు కాదు.... ఏదో కష్టపడి సాగు చేసుకుంటే పంటను కొనడానికి గత ప్రభుత్వం అనేక షరతులు విధించి... రైతన్నలను కష్టాలపాలు చేసేది. డెల్టా పరిధిలోని చివరి భూములకు కూడా సాగు నీటిని అందించేలా ప్రభుత్వం చర్యలుతీసుకుంది.గుడివాడ నియోజకవర్గ పరిధిలోని కాలువలు, డ్రైనేజీల్లో సమస్యల పరిష్కారానికి షార్ట్ టెండర్లు పిలిచాం. త్వరలో పనులు ప్రారంభమవుతాయి. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, ఇరిగేషన్ అధికారులు, రైతులు, పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీరామలింగేశ్వర స్వామి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు



నరసరావుపేట, తెలంగాణ ముచ్చట్లు : జులై 12 : ఈనెల 17వ తారీఖున తొలి ఏకాదశి సందర్భంగా వినుకొండ కొండపై వెలసి ఉన్న శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీరామలింగేశ్వర స్వామి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక శాసనసభ్యులు శ్రీ జీవి ఆంజనేయులు తో కలిసి వినుకొండ లోని మున్సిపల్ సమావేశ మందిరంలో ఏకాదశి ఉత్సవాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని సంబంధిత శాఖలు వారు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించాల న్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు పిఏ సిస్టం ఏర్పాటు చేయడంతో పాటు గుర్తింపు చిహ్నాలు ఏర్పాటు చేయాలాన్నారు. నిరంతర విద్యుత్ అందేలా మరియు లైటింగ్ బాగా ఉండేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పడిన చెత్తను వెంటనే తీసే విధంగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని సూచించారు. అంచనా ప్రకారం 70 వేల పైచిలుకు భక్తులు రావచ్చని వాటికి నాలుగు వంతులు లెక్కన వాటర్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అదే రోజు మొహరం పండుగ ఉన్నందున ఏకాదశి ఉత్సవాలకు అంతరాయం కలగకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. అంబులెన్సును అందుబాటులో ఉంచుకోవాలని అట్లాగే స్టాల్స్ ని ఏర్పాటు చేసి అందులో బెడ్లను కూడా అందుబాటులో ఉంచాలని సంబంధిత వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున భక్తులకు ఇబ్బందిగా కలవకుండా చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. స్థానిక శాసనసభ్యులు శ్రీ జీవి ఆంజనేయులు మాట్లాడుతూ వచ్చిందే సేవా సంస్థలు సేవలు వినియోగించుకొని త్రాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. దొంగతనాలు జరుగుకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న ఏకాదశి ఉత్సవాలకు రాష్ట్ర పండుగగా జరుపుకునేందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి సరోజ, మునిసిపల్ కమిషనర్ కృష్ణవేణి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక శాసన సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ ఉప్పరపాలెం చెరువును పరిశీలించి అందులో మురుగును తొలగించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి చరిత్రను తెలిపే కరపత్రాలను ఆవిష్కరించారు.

# ప్రజల నుండి అందే వినతులపై జవాబుదారీతనంతో వెంటనే స్పందించండి . . కాలయాపన వద్దు

## ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించడంలో ప్రధాన పాత్ర పోషించిన రెవెన్యూ శాఖ . . ఇక రెవెన్యూ సంబంధిత అంశాల పరిష్కారం పై దృష్టిపెట్టండి

చిత్తూరు, తెలంగాణ ముచ్చట్లు :జులై 12 :ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించడంలో రెవెన్యూ శాఖ ప్రధాన పాత్ర పోషించిందని, ఇక రెవెన్యూ సంబంధిత అంశాల పరిష్కారం పై దృష్టి పెట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డిఓ లు, తహశీల్దార్లతో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా అందిన వినతులు, రాష్ట్ర ముఖ్యమంత్రి కుప్పం పర్యటనలో భాగంగా అందిన వినతులు, ముఖ్యమంత్రి సహాయ నిధికి అందిన అర్జీలు, జనన, మరణ ధ్రువపత్రాల పంపిణీ, ఏ పి సేవా సర్వీసెస్, పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థలో నిత్యావసర వస్తువుల పంపిణీ తదితర అంశాల పై సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 2024 జూన్ 18 నుండి జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా అందిన అర్జీలను శాఖల వారీగా పంపడం జరిగిందని,ప్రతి అధికారి ప్రతి రెండు గంటలకు ఒకసారి శాఖాపరంగా మెయిల్స్ ను పరిశీలించి వినతుల పై అధికారులు వెంటనే స్పందించాలని తెలిపారు. రెవెన్యూకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పరిశీలన నివేదికతో చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఇది వరకు ప్రధాన భూమిక పోషించిన రెవెన్యూ శాఖ ఇక కాలయాపన చేయకుండా రెవెన్యూ సమస్యల పరిష్కారం పై దృష్టి పెట్టాలన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ కు వెళ్ళకుండా అర్థవంతంగా నాణ్యతతో పరిష్కరించాలని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు అందిన 97 వినతులకు సంబంధించి తగు నివేదికను ఈ నెల 16 ఉదయం లోపు పంపాలని, అదే రోజు సాయంత్రం 4 గంలకు ఈ అంశం పై సమీక్ష ఉంటుందని, సహాయనిధి కొరకు అందిన వినతులలో చేయదగిన వాటికి నివేదిక ఇచ్చి చేయలేని వాటికి తగిన ఎండార్స్మెంట్ ను తగు విధి విధానాలను సూచిస్తూ అర్జీదారునికి పంపాలన్నారు. సంబంధిత నివేదికను వెబ్ సైటు నందు అప్ లోడ్ చేయాలన్నారు. కుప్పంలో ముఖ్యమంత్రికి అందిన వినతుల పరిష్కారం పై కూడా చర్యలు చేపట్టాలని తెలిపారు. జనన మరణ, కుల ధృవీకరణ పత్రాల మంజూరుకు సంబంధించి ఇప్పటికే పెండెన్సీ ఎక్కువగా ఉన్నదని, పెండెన్సీని తగ్గించాలని, దరఖాస్తుదారులు వారు ఇచ్చిన చిరునామాతో క్షేత్ర స్థాయిలో వివరాలను సరిచూసుకుని సంబంధిత విఆర్ఓ ల నివేదికతో తహశీల్దార్ లు ధృవీకరణ పత్రాలను త్వరితగతిన మంజూరు చేయాలని, ఆన్ లైన్ లో ధృవీకరణ పత్రాలను మంజూరు చేయాలన్నారు. ఏపిసేవా ద్వారా అందించే రెవెన్యూ సేవలలో 671 బియాండ్ ఎస్ఎల్ఏ లో కలవని, తవణంపల్లి మండలంలో ఎక్కువగా కలవని, వీటిని వెంటనే పరిష్కరించాలని తెలిపారు. పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థలో అందించే వస్తువుల పంపిణీ ప్రతి నెల 15 వ తేదీ కల్లా పూర్తి కావాలన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించండి

## - మధ్యాహ్న భోజన పథకం అమలుపై ప్రత్యేక దృష్టి సారించండి

## - జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా





నంద్యాల,తెలంగాణ ముచ్చట్లు : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులం దరికీ నాణ్యమైన విద్యను అందించి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఉపాధ్యాయులను ఆదేశించారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ విద్యార్థినులకు గుణాత్మకమైన విద్యను బోధించి మెరుగైన ఫలితాలు సాధించేం దుకు శ్రద్ధ తీసుకోవాలన్నారు. గత సంవత్సరం ఉత్తీర్ణత శాతంపై అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథక అమలుపై ప్రత్యేక దృష్టిసారించి ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహార పదార్థాలను విద్యార్థులకు ఇవ్వాలన్నారు. పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని అడిగి తెలుసుకుంటూ కచ్చితంగా యూనిఫామ్ ధరించి పాఠశాలలకు హాజరయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. అలాగే టాయిలెట్లు, బాత్రూంలు, చుట్టు పరిసర ప్రాంతాలు పారిశుధ్య లోపం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. పాఠశాలలోని తాగునీటి ట్యాప్ లను పరిశీలిస్తూ శుద్ధ జలం అందిస్తున్నారా లేదా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం సరఫరా చేసిన స్టూడెంట్ కిట్స్ లోని పాఠ్యపుస్తకాలు, నోట్బుక్కులు ఇతర పరికరాలను ఖచ్చితంగా తెచ్చుకోనెలా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు పద్మావతిని ఆదేశించారు. పాఠశాలలోని విద్యార్థులందరూ కచ్చితంగా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పాఠశాలను గదులను పరిశీలిస్తూ విద్యార్థులతో ముచ్చటించారు. అలాగే వంటశాలను పరిశీలించి ఆహార పదార్థాల మెనూ పై వంట ఏజెన్సీ లతో వివరాలు తెలుసుకున్నారు.

# విద్యుత్ సరఫరా, వినియోగదారులకు సేవలు అందించడంలో నాణ్యత ముఖ్యం

## జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా



ఒంగోలు, తెలంగాణ ముచ్చట్లు : విద్యుత్ సరఫరా, వినియోగదారులకు సేవలు అందించడంలో నాణ్యత ముఖ్యమని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ. తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఈ దిశగా దృష్టి సారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. శుక్రవారం విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో ప్రకాశం భవనంలో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని విద్యుత్ సబ్ స్టేషన్లు, వాటి సామర్థ్యం, ప్రస్తుతం విద్యుత్ లభ్యత డిమాండ్, ఫీడర్ లైన్స్, తదితర అంశాలపై ఆమె ఆరా తీశారు. గృహ వినియోగం, పరిశ్రమలు, వ్యవసాయం, ఆక్వా సాగుకు విద్యుత్ సరఫరా చేస్తున్న తీరును ఆమె అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యుత్ సంస్థలకు ఆదాయం బకాయిలు, ఎస్.సి., ఎస్.టి., ఇతర బలహీన వర్గాలకు విద్యుత్ సబ్సిడీ, ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరు ప్రయోజనంపైనా కలెక్టర్ సమీక్షించారు. వివిధ విభాగాలలో సిబ్బంది వివరాలు, ఖాళీలను ఆమె అడిగి తెలుసుకున్నారు. సౌర విద్యుత్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఈ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనులు చేస్తున్న పథకాలను వారికి వివరించాలని అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఏ.పి.సి.పి.డి.సి.ఎల్. ఎస్.ఈ.సత్యనారాయణ. ఈ.ఈ.లు టి.హైమావతి, పి.శ్రీనివాసులు, డి.ఈ.ఈ. కృష్ణకాంత్, ట్రాన్స్కో ఎస్.ఈ. కె.శ్రీనివాస్, డి.ఈ.ఈ. డి.శ్రీనివాస్, నెడ్ క్యాప్ పి.డి. వి.కృష్ణారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై మరో మారు ఐక్య ఉద్యమానికి సమాయత్తమవుదాం

**విశాఖపట్నం,తెలంగాణ ముచ్చట్లు :** రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా జర్నలిస్టుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు. ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కడటమే జర్నలిస్టుల పట్ల వారివైఖరిగా ఉంది. ఈ విషయంలోగత ఐదేళ్ళుగా అధికారంలో ఉన్న జగన్ ప్రభుత్వం పరాకాష్టకు చేరింది. ఇలాంటి పరిస్థితి మారాలంటే పోరాటమే శరణ్యమని విశాఖపట్నం కేంద్రంగా పలు జర్నలిస్టు సంఘాలు భావించి గత ఎన్నికలకు ముందు ఒకే వేదిక మీదకు వచ్చాయి. ఆ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఎన్నికల సమీపించే ముందు పలు కార్యక్రమాలు చేపట్టి జర్నలిస్టుల ఐక్యతను చాటారు. జర్నలిస్టులకు ఉచితంగా ఇళ్ల స్థలాలు,నెలకు రూ. 10వేలు పెన్షన్, కోవిడ్ తో చనిపోయిన జర్నలిస్టులకు ఐదు లక్షల పరిహారం,జర్నలిస్టులపై దాడుల నివారణకు కమిటీలు ఏర్పాటు,ఉచితంగా హెల్త్ కార్డులు, స్థానిక పత్రికలకు సహకారం లాంటి అనేక సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం, జర్నలిస్టులధర్నా,టిడిపి, జనసేన, వైసిపి,ఇతర రాజకీయ పార్టీల ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్టుల సమస్యలు చేర్చాలని కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వం,పార్టీలపై ఒత్తిడి పెంచగాలిగాం. జర్నలిస్టు సంఘాలు,ప్రజా సంఘాలు, వామపక్ష పార్టీలు ఈ పాల్గొని వారి మద్దతు తెలిపారు. దీంతో కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో కూడా జర్నలిస్టులకు ఉచితంగా ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీని చేర్చిస్వయంగా చంద్రబాబు ప్రకటించారు. మిగతా సమస్యలు పరిష్కరిస్తామని హామీలు లభించాయి. ఈ ఐక్య ఉద్యమంలో లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. సత్యనారాయణ, జాప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. యుగంధర్ రెడ్డి,ఎన్ యుజె(ఐ)జాతీయ కార్యనిర్వాహక కార్యదర్శి నాగబోయిన నాగేశ్వరరావు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి కె. చంద్రమోహన్, జాప్ జిల్లా ప్రధాన కార్యదర్శి కీర్తనరావు, తెలుగు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు ఈశ్వర్ చౌదరి,జార్జి, స్మార్ట్ సిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బంగారు అశోక్ కుమార్, ఏపీజేయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట వేణు తదితరులు వారి సంఘాల తరపున ప్రాతినిధ్య వహించారు. ఆనాడు అనేకమంది సీనియర్ జర్నలిస్టులు ఆ కార్యక్రమాలలో పాల్గొన్నారు. దీంతోపాటు ఐక్యజర్నలిస్టు సంఘాల తరపున జిల్లా అధికారులు పై ఒత్తిడి పెంచి చాలా వరకు ప్రైవేటు పాఠశాలల్లో 50% ఫీజు రాయితీ, జర్నలిస్టులకు ఉచితంగా మెడికల్ టెస్టులు నిర్వహణ లాంటి సమస్యలను పరిష్కరించుకోగలిగాం. అదే స్పిరిట్ తో పెండింగ్ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన సమయం ఆసన్నమైంది.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

## - కోడిగుడ్ల సరఫరాలో నాణ్యత పాటించాలి
## - నాడు - నేడు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి
## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్
## - ఆత్మకూరు మండలం వడ్డుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**అనంతపురం, తెలంగాణ ముచ్చట్లు :** విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శుక్రవారం ఆత్మకూరు మండలంలోని వడ్డుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్కూలులో ఎంతమంది పిల్లలు ఉన్నారు అన్న ప్రశ్నకు సమాధానాన్ని ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి తెలుపుతూ 1వ తరగతి నుండి 5 వ తరగతి మొత్తం 21మంది పిల్లలు ఉన్నారని, వీరి బోధనకుహొ1 నుండి 3 వరకు ఒక ఉపాధ్యాయురాలు మరియు 4, 5 వరకు ఒక ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. వివిధ తరగతుల విద్యార్థులకు ఒకే చోట కూర్చోబెట్టి బోధించడం వలనహొఏ విధంగా వారికి అర్థమవుతుందని, టీచర్ల కొరత ఉంటే ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం భర్తీ చేసుకొని పిల్లలకు న్యాయం చేసే విధంగా చూడాలన్నారు. కోడిగుడ్లపై 1 తేదీ నుండి7 తేదీ వరకు బ్లూ, 8 తేదీ నుండి 15 తేదీ వరకు పింక్, 16 తేదీ నుండి 23 తేదీ వరకు గ్రీన్, 24 తేదీ నుండి 30 వరకు బ్రౌన్ వంటి కోడింగ్ ఉండాలికానీ ఈ కోడిగుడ్లు ఎటువంటి కలర్ కోడింగ్ లేకుండా ఎందుకు ఉన్నాయని,హొకోడిగుడ్లు తీసుకునే సమయంలో కోడింగ్ లేకుండా ఏ విధంగా తీసుకుంటారని హెచ్ఎం ఉమాదేవి మరియు ఎండిఎం ఏడి. నాగరాజుని ప్రశ్నించారు. ఇలానే జిల్లా అంతా సప్లై చేస్తున్నారా అని, ఇలాంటి తప్పులు జరగకుండా చూడాలనిహొజిల్లా కలెక్టర్ ఆదేశించారు. చిక్కీలు కూడా అన్ని అయిపోయాయని, అయిపోయేంతవరకుహొఎందుకున్నారని అడగగా, ఏజెన్సీ వారు రేపు ఉదయం వస్తాయని హెచ్ఎం తెలిపారు. నాడు -నేడులో పనులు పూర్తిగా చేయకుండా ఎందుకున్నారని ఎంఈఓని అడగగా, నిధుల కొరత కారణంగా ఆలస్యం జరిగిందని తెలిపారు. జిల్లా మొత్తం నాడు -నేడుహొ పనుల క్రింద ఎంత మొత్తంలో నిధులు అవసరమో నివేదిక తయారుచేసి పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎండిఎం ఎండి నాగరాజు, డిఓఈఓ, అనంతపురం శ్రీనివాసరావు, ఎంఈఓ-1 నరసింహారెడ్డి, ఎంఈఓ -2 రామాంజనేయులు, హెచ్ఎం ఉమాదేవి, పంచాయతీ సెక్రెటరీ సునియాన్, సర్పంచ్ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 18వ తేదీ నుండి ఆగస్టు 2వ తేదీ వరకు ఇంటింటా కుష్టు వ్యాధి సర్వే కార్యక్రమం

**తిరుపతి,తెలంగాణ ముచ్చట్లు :జులై 12 :** ఈనెల 18వ తేదీనుండిఆగస్టు 2వ తేదీ వరకు ఇంటింటా కుష్టు వ్యాధి సర్వే చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీహరి, మరియు జిల్లా కుష్టు ఎయిడ్స్ మరియు టీవీ అధికారి డాక్టర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోనివైద్యాధికారులందరికీ ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీహరి ప్రారంభించారు. జిల్లాలోని ఆశ, మగ వాలంటీర్లు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి చర్మం మీద స్పర్శ లేని మచ్చలు ఉన్నట్లయితే వాటిని గుర్తించి వారి వివరాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్యాధికారి దగ్గర పరీక్ష చేయించి వాటికి సంబంధించిన చికిత్సను అందించాలన్నారు. దీనికోసం వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో పనిచేయాలని ఈ వ్యాధి చికిత్స. కారణాలు నివారణ చర్యలను ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం కుష్టి వ్యాధిలక్షణాలు,చికిత్స విధా నం మొదలగునవి వైద్య అధికారులకు వివరించారు. అనంతరం జిల్లా కుష్టు ఎయిడ్స్ మరియు టీపీ అధికారి డాక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మచ్చలను అశ్రద్ధ చేయకుండా శరీరంలో పూర్తిగా పరీక్ష చేయాలన్నారు. ఇందుకోసమే ఆడవాళ్లను ఆశ వర్కర్లు మగవాళ్ళను మేల్ వాలంటీర్లు పరీక్ష చేస్తారన్నారు. అనంతరం డామియ ఎన్ ఫౌండేషన్ ఇండియా ట్రస్ట్ కార్యదర్శి శివ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కుష్టు వ్యాధి గురించి వైద్యాధికారులకు ఆయన వివరించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ మృదుల వాణి, డాక్టర్ హరిత, లెప్రసీ వార్డు వైద్యాధికారి డాక్టర్ మధుబాబు, డిస్ట్రిక్ట్ న్యూక్లిస్ టీం,డాక్టర్ ఎస్వీ రమణ, ఫిజియోథెరపిస్ట్, డిపిఎమ్ఓ. తిరు జ్ఞానం, డిప్యూటీ డెమో. కిరణ్ కుమార్, ఎస్ .ఓ. నాగేంద్ర కుమార్, మరియు జిల్లాలోని వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్రాభివృద్ధి లక్ష్యంగా అడుగులు

## - మీడియా సూచనలు, సలహాలతో ప్రజలకు మరింత పారదర్శకంగా సేవలు
## - జిల్లా కలెక్టర్ డా. జి.సృజన



**ఎన్టీఆర్ జిల్లా,తెలంగాణ ముచ్చట్లు :** భౌగోళిక, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ విశిష్టతలకు నిలయమైన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్గా బాధ్యతలు నిర్వర్తిస్తుండటం తనకు లభించిన అదృష్టమని.. బాధ్యతలు స్వీకరించిన దగ్గరి నుంచి జిల్లా సమగ్రాభివృద్ధి లక్ష్యంగా అడుగులు వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.సృజన అన్నారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్తో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల పరిచయ కార్యక్రమం జరిగింది. మీడియా ప్రతినిధులను పరిచయం చేసుకున్న అనంతరం కలెక్టర్ సృజన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో మీడియా పాత్ర చాలా కీలకమైందని.. మీడియా సూచనలు, సలహాలతో ప్రజలకు మరింత పారదర్శకంగా సేవలందించేందుకు కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా సమష్టి కృషితో జిల్లాను అన్ని రంగాల్లో ముందు నిలిపేందుకు చేసే కృషిలో మీడియా సహాయ సహకారాలు అవసరమని పేర్కొన్నారు. తరగతి గదిలో విద్యార్థులకు టీచింగ్ ప్రణాళికకు అనుగుణంగా బోధన జరిగేలా... మంచి బోధనా ఫలితాలు వచ్చేలా చేసి సమాజంలో మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా వసతి గృహ విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు కెరీర్ పరంగా భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు వెళ్లేలా కౌన్సెలింగ్ అందించడం, స్ఫూర్తిని నింపేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు తగిన విధంగా యువతలో నైపుణ్యాలు పెంపొదించడం ద్వారా సుస్థిర ఉపాధి అవకాశాలను పొందొచ్చని.. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ అంతరంపై సమగ్ర సర్వే నిర్వహించి.. ప్రత్యేక కార్యక్రమాల ద్వారా నైపుణ్యాలు అందించడంపై దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. బాయిలర్స్, రసాయనాలు వంటివి ఉన్న పరిశ్రమల్లో ప్రమాదాలు జరక్కుండా తీసుకున్న భద్రతా చర్యలపై ప్రత్యేక కమిటీలతో తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా ఎ.కొండూరులో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, సీజనల్ వ్యాధుల కట్టడి, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, ప్రైవేటు నీటి ప్లాంట్లు, కాలువల్లో వ్యర్థాలు తదితరాలపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు కలెక్టర్ సృజన సమాధానాలిచ్చారు. సమావేశంలో డీఐపీఆర్వో యు.సురేంద్రనాథ్, డీపీఆర్వో ఎస్వీ మోహనరావు, అడిషనల్ పీఆర్వో కె.రవి, ఆడియో విజువల్ సూపర్వైజర్ వీవీ ప్రసాద్, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాతృ మరియు శిశు మరణాలు అరికట్టాలి

## -డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి





**అనంతపురం,తెలంగాణ ముచ్చట్లు :** మాతృ మరియు శిశు మరణాలు అరికట్టాలని డిఎంహెచ్ఓ డా. ఈబి.దేవి ఆదేశించారు. నగరంలోని డిఎంహెచ్ఓ కార్యాలయంలో శుక్రవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. ఈబి. దేవి అధ్యక్షతన గత మాసంలో జిల్లాలో జరిగిన మాతృమరణాలు మరియు శిశు మరణాలకు గల కారణాలుపైన సంబంధిత ఆ ప్రాంత డాక్టర్స్ మరియు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షా సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ మాతృమరణాలు శిశుమరణాలు నివారించాలని, ముఖ్యంగా శిశు మరణం కానీ, మాతృ మరణం కానీ జరిగినప్పుడు మరణానికి ముందు ఏ రకమైన ఇబ్బందులు ఎదురైనాయి, మరణానికి గల కారణాలు తెలుసుకొని మరోసారి అలాంటి కారణంతో మరణం జరగకుండా డాక్టర్స్, సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గర్భిణీ స్త్రీ డెలివరీ తరువాత కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలన్నారు. ఐసిడియస్ ప్రాజెక్టు వారు గర్భిణీ స్త్రీ లకు అందించే న్యూట్రిషన్ ఫుడ్ ను వారు సంపూర్ణముగా తీసుకొనేలా చూసి రక్త హీనతతో బాధ పడకుండా చూడాలన్నారు. అలాగే మాతృ మరణం జరిగినపుడు జిల్లా నోడల్ టీం కూడా క్షేత్రస్థాయికి వెళ్లి విచారించాలన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారాలులోపు రిజిస్ట్రార్ చేసుకొని ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు, వైద్యసేవలు అందించాలని కోరారు. ఏ తల్లి ప్రసవ అనంతరం అధిక రక్తస్రావంతో మరణించ కూడదని, ప్రతి గర్భిణీ స్త్రీని పరీక్షించాలని, ప్రమాదకర లక్షణాలు వున్న గర్భిణీ స్త్రీల పట్ల తగిన జాగ్రతలు తీసుకొంటూ సుఖప్రసవం జరిగేలా చూడాలని ఆదేశించారు. రక్తహీనత వున్నా, గుండె సంబంధిత సమస్యలు వున్నా తక్కువ ఎత్తు, తల్లి గర్భంలో ఉమ్మనీరు తక్కవ వున్నా, బిడ్డ పెరుగుదల లేకపోయినా, హైరిస్క్ గర్భవతులను గుర్తించి వారికి ప్రత్యేక వైద్యసేవలు అందించాలన్నారు. ఆశాడే రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రము డాక్టర్స్, వైద్య సిబ్బందికి, గర్భిణీ స్త్రీలకు, తల్లి మరియు బిడ్డకు సంబంధించిన ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. శిశు మరణాల విషయంలో కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలన్నారు. ఏ శిశువు అయినా నెలలు నిండక పుట్టినా, లేదా తక్కువ బరువుతో పుట్టినా, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతునన్నా యన్ఆర్సిలో చేర్పించి పిల్లల ఆరోగ్యం కాపాడాలన్నారు. మాల్ న్యూట్రిషన్ వల్ల ఏ శిశువు మరణించకూడదన్నారు. పుట్టిన ప్రతి శిశువుకు గంటలోపు తల్లిపాలు తాగించాలన్నారు. బుడ్డి పాలు తాగించడం మంచిది కాదన్నారు. ప్రతి తల్లి శిశువుకు పాలిచ్చు టెక్నిక్స్ తెలుసుకోవాలన్నారు. అంతిమంగా ఏ శిశువు జన్మిస్తూ మరణించకూడదు, ఏ తల్లి జన్మనిస్తూ మరణించకూడదని తెలిపారు. ఈ సమావేశంలో డి.సి.హెచ్.యస్ డా.డేవిడ్ సెల్వీమన్ రాజ్, డిఐఓ డా.యుగంధర్, ఐసిడియస్ పిడి డా.శ్రీదేవి, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి డాక్టర్స్ డా.నవీన్ కుమార్, డా. ఇందిరా ప్రియదర్శిని, డా.శంకర్ నారాయణ, యంపిహెచ్ఓ ఈఓ లక్ష్మన్న, యంపిహెచ్ఓ హేమలత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# సినిమా న్యూస్



# బికినీ బీచ్‌లో కిల్లర్ వైరస్



ప్రతిష్టాత్మకమైన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ 2024లో తన అంతర్జాతీయ చలనచిత్ర పోస్టర్‌ను ఆవిష్కరించిన అతి పిన్న వయస్కురాలిగా నటి అవ్‌నీత్ కౌర్ ఒక గొప్ప మైలురాయిని సాధించింది. కేన్స్‌లో అద్భుత అరంగేట్రం కెరీర్‌లో ఒక ముఖ్యమైన ఘట్టం. అంతర్జాతీయ చిత్రం లవ్ ఇన్ వియత్నాం తన ఫేట్ ని మారుస్తుందని అవ్ నీత్ నమ్ముతోంది. గ్లామ్ అండ్ గ్లిజ్ ప్రపంచంలో ఎదుగుతున్న ధృవతారగా ఇది తొలి పెద్ద అడుగు. ప్రస్తుతం సోషల్ మీడియాల్లోను అవ్ నీత్ హైస్పీడ్ తో దూసుకుపోతోంది. తాజాగా అవ్ నీత్ బీచ్ వెకేషన్ కి సంబంధించిన ఫోటోషూట్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. బ్లూ బికినీ ధరించి కాంబినేషన్ గా వైట్ హ్యాట్ ని షేడ్స్ ని ధరించిన అవ్ నీత్ లుక్ కి అభిమానుల నుంచి అద్భుత స్పందన వస్తోంది. అవ్ నీత్ కిల్లింగ్ అంటూ అభిమానులు ప్రశంసిస్తున్నారు. చాలా మంది అభిమానులు లవ్ హార్ట్ ఈమోజీలను షేర్ చేస్తున్నారు. అవ్ నీత్ టూ హాట్ గా ఉందంటూ బోయ్స్ కితాబిస్తున్నారు. ప్రస్తుతం ఈ పోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. తాజా ఇంటర్వ్యూలో అవ్ నీత్ మాట్లాడుతూ.. -లవ్ ఇన్ వియత్నాం భారతీయ, అంతర్జాతీయ సినిమాల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడానికి ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది. ఈ చిత్రం ప్రపంచ ప్రేక్షకులకు మన ప్రతిభను ప్రదర్శించడానికి ఉన్న ఒక అవకాశంగా భావిస్తున్నాం- అని తెలిపింది. లవ్ ఇన్ వియత్నా .. భారత్- వియత్నాం నేపథ్యంలో ప్రేమకథా చిత్రం. రహత్ షా కజ్మీ రచన దర్శకత్వం వహించారు. ఒమంగ్ కుమార్, కెప్టెన్ రాహుల్ బాలి, అభిషేక్ అంకుర్‌లతో కలిసి ఈ సినిమాను నిర్మించారు. దీనిని తారిఖ్ ఖాన్, జెబా సాజిద్, సామ్‌టెన్ హిల్స్, అసోసియేట్ ప్రొడ్యూసర్ వికాస్ శర్మ సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

# బీచ్ ఇసుకలో బికినీ గాళ్ ట్రీట్



స్వీడిష్ బ్యూటీ ఎల్లి అవ్రామ్ సీరియస్ నటిగా కెరీర్‌ను అన్వేషించడానికి బాలీవుడ్‌లో అడుగుపెట్టి 11 సంవత్సరాలు పూర్తయింది. ఇది తనకు రోలర్-కోస్టర్ రైడ్ అని ఇటీవల ఇంటర్వ్యూలో ఎల్లీ వెల్లడించింది. అయితే స్వీడన్‌లో కుటుంబానికి దూరంగా ఉండటం తనకు అతిపెద్ద సవాలుగా ఉందని, దానిని జయించేందుకు తాను ఇంకా కష్టపడుతున్నానని తెలిపింది. మరోవైపు ఎల్లీ సోషల్ మీడియా ఫోటోషూట్లకు అంతర్జాలంలో గిరాకీ ఉంది. ముఖ్యంగా బికినీ బీచ్ సెలబ్రేషన్స్ తో నిరంతరం స్పెషల్ ట్రీట్ ఇచ్చే ఎల్లీ ఈసారి కూడా ఆ విషయంలో అభిమానులను నిరాశపరచలేదు. తాజాగా ఎల్లీ బికినీ బీచ్ సెలబ్రేషన్స్ కి సంబంధించిన ఫోటోషూట్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. బికినీలో అందాలను కవర్ చేసేందుకు లూజ్ వైట్ షర్ట్ ని ధరించి మరింత వేడి పెంచింది. ఇక ఇసుకలో బికినీ సుందరి ఎల్లీ అందాలు మరింతగా మైమరిపిస్తున్నాయి. కుటుంబానికి దూరమైనందుకు ఆవేదన: 2013లో మిక్కీ వైరస్ చిత్రంతో ఎల్లీ బాలీవుడ్‌లోకి ప్రవేశించింది. ఆ తర్వాత కిస్ కిస్కో ప్యార్ కరూన్, జబరియా జోడి, మలంగ్, నానే వరువేన్, గణపత్ వంటి భారీ ప్రాజెక్ట్‌లలో నటించింది. ఇప్పటికే దశాబ్ధం పైగా కెరీర్ రన్ కొనసాగించింది. ఈ ప్రయాణం గురించి ఎల్లీ మాట్లాడుతూ.. బాలీవుడ్‌లో నా ప్రయాణం అద్భుతంగా ఉందని వ్యాఖ్యానించింది. ఎల్లీ మాట్లాడుతూ..%--%ఇది హెచ్చు తగ్గుల రోలర్ కోస్టర్. కానీ నన్ను నమ్మి నటించే అవకాశాలను అందించిన దర్శకనిర్మాతల నుండి నాకు లభించిన ఆదరణ వల్ల నేను అన్నింటినీ అందంగా భావిస్తున్నాను%--%అని అవ్రామ్ వ్యాఖ్యానించారు. నేను చాలా విభిన్నమైన పాత్రలు చేస్తున్నందుకు కృతజ్ఞురాలిని. నటిగా బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించే అవకాశాల్ని పొందుతున్నాను. నేను ఎప్పుడూ కలలు కనేది ఇదే. వైవిధ్యమైన పాత్రలు చేయాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నాను. ఇప్పుడు, నేను రకరకాల భాషలలో సినిమాలు చేస్తున్నాను.

# ఆ పనిచేయాలంటే రష్మికకి సిగ్గేస్తోందిట!



నేషనల్ క్రష్ రష్మిక మందన్నా అల్లరి పిల్ల అని ప్రత్యేకంగా చెప్పాలా? అమ్మడిలో ఆ రకమైన యాటిట్యూడ్ తో మరింత మంది అభిమానుల్ని సంపాదించుకుంది. నెటి జనులతో క్లోజ్ గా ఇంటరాక్ట్ అవ్వడం.. మీడియా సమావేశంలో జోకులేయడం..రకరకాల ఎక్స్‌ప్రెషన్స్ తో అలరించడం వంటివి రష్మికకే చెల్లాయి. ట్యాలెంట్ తో పాటు అమ్మడిలో ఈ రకమైన క్వాలిటీ కూడా క్రేజ్ కి ఓ కారణంగా చెప్పొచ్చు. అందులోనూ బాలీవుడ్ కి వెళ్లిన తర్వాత అమ్మడు మరింత ఎనర్జిటిక్ గా పనిచేస్తుంది. ఫిట్ నెస్ ఫ్రీక్ గా ఏ రేంజ్ లో వెలిగిపోతుందో తెలిసిందే. బాలీవుడ్ భామలకే పోటీగా నిలుస్తుంది. ఈ నేపథ్యంలో తాజాగా రష్మిక మరో ఇంట్రెస్టింగ్ సెల్ఫీ పోస్ట్ చేసింది. అందులో అమ్మడు చేతిలో స్మార్ట్ ఫోన్ పట్టుకుని నవ్వుతూ సెల్ఫీ దిగింది. రష్మికలో బ్యూటీని పక్కనబెడితే ఈ ఫోటోని ఉద్దేశించి ఓ ఇంట్రెస్టింగ్ కామెంట్ చేసింది. %-%హాయ్ మైలవ్స్%-% అంటూ నెటి జనుల్ని ఉద్దేశించి ఇలా రాసుకొచ్చింది. %-%ఇలా ఎందుకంటున్నానంటే? నాకు నేనుగా నా సెల్ఫీని పోస్ట్ చేయడానికి ఎందుకనో షై ఫీలింగ్ కలుగుతోంది. అది సరే గానీ నా గ్యాలరీలో నన్ను మిలియన్ల మంది ఇష్టపడుతున్నారు. కానీ మీ అందరిని అలరించేలా ఎక్కువ ఫోటోలు, పోస్ట్ లు చేయలేకపోతున్నాను. కానీ ఈ ఒక్కటీ మీకోసం అంటూ రష్మిక ఏకంగా కుర్రాళ్లందరికీ ఓ హగ్ నే విసిరింది. అలాంటి ఎమోజీని పోస్ట్ చేసి తన అభిమానాన్ని చాటుకుంది. మరిన్ని సెల్ఫీలు పోస్ట్ చేయడం వల్ల మరింత సౌకర్యంగానూ నాకు ఉంటుంది%-% అని రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. రష్మిక అభిమానులు క్యూటీ , నాటీ, మైలవ్, లుక్స్ బ్యూటీఫుల్ అంటూ పొగిడేస్తున్నారు. హగ్ ఇవ్వడం వెనుక ఓ ఇంట్రెస్టింగ్ కామెంట్ ఉంది. ఇది కేవలం ఆన్ లైన్ లోనే? ఆఫ్ లైన్ లో అలాంటి హగ్ మాకు లేదా? అన్నట్లో ఒకరు రాసుకొచ్చారు.

# కేసు వెనక్కి తీసుకుంటే 5 కోట్లు.. - కళ్యాణ్ దిలీప్ సుంకర



రాజ్ తరుణ్ అతని మాజీ ప్రియురాలు లావణ్య వివాదంలో మరో కీలక విషయాన్ని లాయర్ కళ్యాణ్ దిలీప్ సుంకర ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టారు. సెలబ్రెటీ లాయర్ నుంచి మెసేజ్ లు పెట్టిస్తున్నారని, కేసు వెనక్కి తీసుకుంటే 5 కోట్లు ఇస్తానని రాజ్ తరుణ్ ఆఫర్ చేశాడంటూ కళ్యాణ్ దిలీప్ సుంకర బయటపెట్టారు. వాట్సాప్ లో తనకొచ్చిన మెసేజ్ ని చూపించారు.అలాగే ముంబై నుంచి మాల్వీ మల్హోత్రాకి సంబందించిన మనుషులం అంటూ బెదిరింపులకి పాల్పడుతున్నారని కళ్యాణ్ దిలీప్ సుంకర తెలియజేశారు. ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా హింసించి నలిపేస్తుంటే ఎవరైనా తిరగబడతారని, ఈ క్రమంలో బూతులు మాట్లాడితే దానిని చూపించి లావణ్యని తప్పుగా చిత్రీకరిస్తున్నారని కళ్యాణ్ దిలీప్ సుంకర తెలిపారు. నీ విక్టిమ్ కార్డు ఎండ్ అయిపోయిందని ఒక లాయర్ తనకి మెసేజ్ చేశాడంటూ లావణ్య ఇంటర్వ్యూలో పేర్కొంది. అలాగే ఫోన్ లు చేసి బెదిరిస్తున్నారని, తెలిపింది. మెయింటెనెన్స్ కోసం తన గోల్డ్ మొత్తం అమ్ముకున్నానని లావణ్య తెలియజేసింది.మీడియాలో ఉన్న కొంత మంది లావణ్య గురించి చాలా తక్కువ చేసి మాట్లాడుతున్నారని, అసలు ఏమీ తెలియకుండా, కనీసం కంప్లైంట్ కూడా చదవకుండా లావణ్య మీద విమర్శలు చేస్తున్నారని కళ్యాణ్ దిలీప్ సుంకర ప్రశ్నించారు. బెదిరింపులకి పాల్పడుతున్న ఆ లాయర్ ఎవరో, అతని భాగోతం ఏంటో బార్ కౌన్సిల్ లో కచ్చితంగా తేల్చుకుంటా అని కళ్యాణ్ దిలీప్ అన్నారు. ఎవరో ఓ వ్యక్తి ఫోన్ చేసి లావణ్య 60 లక్షలు ఎత్తుకుపోయిందని హరాస్ చేస్తున్నా రని, చట్టపరంగా తేల్చుకోమని వారికి మా వైపు నుంచి హెచ్చరించడం జరిగిందని చెప్పుకొచ్చారు.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**

**TELTEL12273** Website : www.telanganamuchatlu.in "Mail I'd: telanganamuchatlu.in@gmail.com